


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

వైఎస్ఆర్ కడప

ఆదివారం 18 మే 2025

పేజీలు - 09


కౌంట్‌డౌన్

# ఊపందుకున్న.. మహానాడు

- పనులు పరిశీలించిన రాష్ట్ర అధ్యక్షులు పల్లా
- నేడు హెూంమంత్రి అనితతో పాటు పలువురు మంత్రులు రాక
- ఇంఛార్జి మంత్రి సవిత అధ్వర్యంలో ఏర్పాట్లపై నేడు ప్రత్యేక సమావేశం
- జిల్లా నేతలంతా హాజరు..
- నిర్వహణ కమిటీలు ఏర్పాటు చేసే అవకాశం



కడప బ్యూరో - మేజర్‌న్యూస్

కడప నగర సమీపంలో ఈనెల 27,28,29 తేదీలలో నిర్వహించతలపెట్టిన టీడీపీ మహానాడు ఏర్పాట్లు ఊపందుకున్నాయి. 135 ఎకరాల సువిశాల మైదానంలో నిర్వహిస్తున్న మూడురోజుల టీడీపీ సంబురానికి ఏర్పాట్లు చకచక జరుగుతున్నాయి. కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణచైతన్యరెడ్డి, టీడీపీ జిల్లా అధ్యక్షుడు, పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డి(వాసు) నిత్యం పనులను పర్యవేక్షిస్తున్నారు. దగ్గరుండి సూచనలు, సలహాలు ఇస్తూ పనులను వేగంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు. పనులను పర్యవేక్షించేందుకు ఆదివారం పలువురు రాష్ట్ర మంత్రులు రానున్నారు.

రాష్ట్ర హెూంశాఖా మంత్రి అనిత నేడు కడపకు రానున్నారు. సాయంత్రం 4 గంటలకు నగర శివార్లలోని పబ్బాపురంలో మహానాడు నిర్వహించే ప్రాంగణాన్ని పరిశీలిస్తారు. అక్కడే సంబంధిత పోలీసు అధికారులతో భద్రతా ఏర్పాట్లపై సమీక్షిస్తారు. వీఐపీల రక్షణతోపాటు ట్రాఫిక్ అంతరాయం లేకుండా తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా పోలీస్ అధికారులతో చర్చిస్తారు. అదేవిధంగా జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత మిగతా 2పేజీలో

## సీఎం పర్యటన విజయవంతం చేయాలి : జిల్లా కలెక్టర్

## 13 మంది తహసీల్దార్లకు షోకాజ్ నోటీసులు

### ఫ్రీ హెూల్డ్ భూ అక్రమాలపై కలెక్టర్ సీరియస్

కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్ :

ఫ్రీ హెూల్డ్ భూముల అక్రమాలపై జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి ప్రత్యేక దృష్టి సారించారు. టాస్క్ ఫోర్స్ కమిటీ ద్వారా లోతైన విచారణ చేపట్టారు. అందులో భాగంగా అసైన్డ్ భూముల ఫ్రీ హెూల్డ్ విషయంలో నిబంధనలు అతిక్రమించారని జిల్లాలోని 13 మంది తహసీల్దార్లకు షోకాజ్ నోటీసులు జారీ అయ్యాయి. గతంలో 20 ఏళ్ల కాలపరిమితితో అసైన్డ్ భూముల పై రైతులకు యాజమాన్య ..మిగతా 2పేజీలో

## రూ. 2.50 కోట్లు ముట్టజెబితే ఛైర్మన్ పదవి ఇచ్చారు

..వార్త 2 పేజీలో

## ప్రజల సహకారంతోనే... స్వచ్ఛ ఆంధ్ర సాధ్యం

### భవిష్యత్తు తరాల కోసం చెట్లు నాటాలి : కలెక్టర్

### పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత: ఎమ్మెల్యే



**చెన్నూరు మేజర్‌న్యూస్:** ప్రజల సహకారంతోనే స్వచ్ఛంద సాధ్యమని జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్,కమలాపురం శాసనసభ సభ్యులు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి అన్నారు.చెన్నూరు లోని స్థానిక గ్రామపంచాయతీ ఆవరణం(పార్కు)లో 2047 స్వర్ణాంధ్రప్రదేశ్ లక్ష్యంగా ప్రతి మూడవ శనివారం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మన ఇంటితో పాటు మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రం చేసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఇళ్లలోనే వ్యర్థ పదార్థాలను తడి,పొడి చెత్తలను వేరువేరుగా చేసి హరిత రాయబాలకు ఇవ్వాలన్నారు.చెత్త చెదారని ఎక్కడ పడితే అక్కడ రోడ్లపై వేయకూడదన్నారు.మనకు ఉన్న సహజ వనరులను పొదుపుగా వాడి రాబోయే తరాలకు ఆదర్శంగా నిలవాలన్నారు.ఇంట్లో వాడే నీటిని ..మిగతా 2పేజీలో

## బొల్లోరా వాహనము ఎక్స్ఎల్ స్కూటర్ ఢీకొని ఇద్దరు మృతి ...!



**కలసపాడు మేజర్‌న్యూస్:** కలసపాడు ఐటిఐ కాలేజ్ దగ్గర శనివారం సాయంత్రం ఎక్సెల్ బైకు బొల్లోరా వాహనం ఢీ కొన్న సంఘటనలో ఎక్సెల్ బైక్‌లో ప్రయాణిస్తున్న ఇద్దరు మృతి స్పాట్లోనే చెందారు వివరాల్లోకి వెళితే శనివారం సాయంత్రం కలసపాడు మండలం సింగరాయపల్లి గ్రామానికి చెందిన తలారి జస్వంత్ (14) అతని అవ్వ ఎంబడి సౌరమ్మ (45) ఇరువురు కలసపాడు నుంచి సింగరాయపల్లెకు వెళుతుండగా ఐటిఐ కాలేజ్ సమీపంలో ఎక్సెల్ బైకు ..మిగతా 2పేజీలో


JB Hospital

జె బి హాస్పిటల్ లో AI [ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్] టెక్నాలజీ ద్వారా అత్యాధునికమైనా రోబోటిక్ కీళ్ళ మార్పిడి చికిత్స అతి తక్కువ ధరలో

- ఇప్పుడు ప్రపంచంలో అత్యధికంగా ఉపయోగించబడుతున్న AI [ Artificial Intelligence ] టెక్నాలజీ ద్వారా కీళ్ళ మార్పిడి చేయడం వలన 100% ఖచ్చితత్వము, చీము పట్టకుండా ఆపరేషన్ చేసి నడిపించబడును.
- 16 సంవత్సరాల అనుభవం కలిగిన ప్రముఖ Robotic కీళ్ళ మార్పిడి మరియు ఆర్థ్రోస్కోపి ( కీ హోల్ ) సర్జన్ డాక్టర్ S.జహంగీర్ భాషా గారి ఆధ్వర్యంలో ఆపరేషన్లు
- రాయలసీమలోని మొట్టమొదటి 5th జనరేషన్ మరియు అమెరికా కంపెనీ అయిన Johnson & Johnson వారిచే తయారు చేయబడిన VELYS ROBO
- 3D ప్రింటింగ్, Zero Error టెక్నిక్, Custom Made ఇంప్లాంట్స్ అనగా ఇంతకు మునుపు చిప్పను బట్టి మోకాళ్ళ ఎముకలు కట్ చేసేవారు, కానీ ఇప్పుడు ఎముకను బట్టి చిప్పను అమర్చడం జరుగును, తద్వారా ఎముకను అతి తక్కువగా కట్ చేయడం, దాని చుట్టూ ఉన్న మాంసం అతి తక్కువ కట్ చేయడం వల్ల నొప్పి చాలా తక్కువ ఉండును, అతి తక్కువ రక్తస్రావం మరియు రికవరీ ఫాస్ట్ గా ఉండును
- రోబో అసిస్టెంట్ టెక్నిక్ కాబట్టి ఆపరేషన్ డాక్టర్ గారి ఆధ్వర్యంలో జరుగును. రోబో ఆధ్వర్యంలో కాదు. తద్వారా ప్రమాదాలకు తావులేదు.
- చీము పట్టకుండా యాంటీబయాటిక్ కుట్లు, డ్యుయల్ యాంటీబయాటిక్ సిమెంట్ ఉపయోగించబడును.



# ప్రధానమంత్రి సురక్షిత బీమా సద్వినియోగం చేసుకోండి

### కేవలం రూ. 20తో రూ. 2 లక్షల బీమా సదుపాయం



**పులివెందుల, మేజర్‌న్యూస్:** ప్రధా నమంత్రి సురక్ష బీమా యోజన పథకం పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బిజెపి ఎస్సీ మోర్చా కడప జిల్లా అధ్యక్షులు కోడు మూర్తి శ్రీరాములు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన పత్రిక ముఖంగా తెలుపుతూ గ్రామీణ ప్రాంతాల్లోని ఉపాధి కూలీలు కార్మికులు ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకం మీద అవగాహన కల్పించాలని అధికారులకు కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది ఈ పథకం గురించి అవగా హన లేక చాలామంది దూరమైపోతున్నారని పేర్కొంది ఏడాదికి 20 రూపా యలు బ్యాంకులలో మీ ఖాతాలో ప్రీమియం చెల్లించడం ద్వారా 18 ఏళ్ల నుండి 70 ఏళ్ల వారు ప్రమాదంలో పూర్తిగా అవయ వాలు కోల్పోయిన. మరణస్తంభవించిన రెండు లక్షల రూపాయలు పరిహారం అవకాశం కల్పించినట్లు పేర్కొంది. ఈ అవకాశం ప్రతి ఒక్క పేద ప్రజలు స్వదినియోగం చేసుకోవాల్సిందిగా మన కుటుంబాలకు సహాయంగా తోడ్పడతా రణి. ప్రధానమంత్రి సురక్షిత బీమా ప్రతి ఒక్కరూ చేయించుకుంటారని తెలిపారు.

# బొల్లోరా వాహనము ఎక్స్ ఎల్ స్కూటర్ ఢీకొని ఇద్దరు మృతి ..!



(మొదటి పేజీ తరువాయి)

బొలెరో వాహనం ఢీ కొనడంతో అక్కడి కక్కడే ఇద్దరూ మృతి చెందారు సింగ రాయపల్లిలో జరిగే తిరుణాలకు సరు కుల నిమిత్తం కలసపాడు నుంచి ఇంటికి సరుకులు తీసుకు వెళు తుండగా చెన్ను పల్లి నుంచి గొర్రెలు తీసుకొని సంతకు వెళు తున్న బొలెరో వాహనం ఐటిఐ కాలే జ్ దగ్గర బైకును ఢీ కొన డంతో ప్రమాదం జరిగిందని స్థానికులు తెలిపారు. ప్రమాద విషయం తెలిసిన వెంటనే బంధువులు చేరుకుని ఇంటి నుంచి సంతోషంగా బయలుదేరి తిరునాళ్లకు సంబంధించిన సరుకుల కోసం వెళ్లి ప్రమాదం జరిగి విగత జీవులుగా పడి ఉండి చూసి కన్నీటిపర్యం అయ్యారు. ప్రమాద సంఘటన తెలుసుకున్న కలసపాడు ఎస్సై తిమోతి పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని కేసు దర్యాప్తు చేసి విచారిస్తున్నట్లు కలసపాడు ఎస్సై తిమోతి తెలిపారు.

# 13 మంది తహసీల్దార్లకు.. షోకాజ్ నోటీసులు

(మొదటి పేజీ తరువాయి)

హక్కులు కల్పిస్తూ చట్ట సవరణలు చేసిన విషయం తెలిసిందే. అసైన్డ్ భూములను ఫ్రీ హోల్డ్ చేయడంలో అవకతవకలు చోటుచేసుకున్నాయనే ఆరోపణలు రావడంతో జిల్లా రెవెన్యూ యంత్రాంగం విచారించింది. అప్పట్లో ఆయా మండలాల్లో పనిచేసిన తహసీల్దార్లకు షోకాజ్ నోటీసులు జారీ చేసింది. అప్పట్లో తహసీల్దార్లుగా పనిచేసిన అనూరాధ (మైదుకూరు), వి.గంగయ్య (పోరుమామిళ్ల) మధుసూదన్ రెడ్డి (బద్వేల్), విజయకుమారి (వీఎన్‌పల్లె), లక్ష్మీనారాయణ (లింగాల), మహబూబ్ బాషా (సింహాద్రి పురం), గుర్రప్ప (జమ్మ లమడుగు), ఉదయభాస్కర్ రాజు (పెండ్లిమర్రి), సువర్ణ (బి.మఠం), సరస్వతి (కమలాపురం) రామచంద్రుడు (కాశినాయన), వెంకటసుబ్బయ్య (వేముల), శంకర్రావు (వల్లూరు) లు షోకాజ్ నోటీసులు అందుకున్న వారిలో ఉన్నారు. ప్రధానంగా మైదుకూరు, లింగాల, బి.మఠం, జమ్మలమడుగు మండలాల్లో భారీగా అవకతవకలు జరిగినట్లు తెలిసింది. కాగా ఇప్పటికే మైదుకూరు ప్రాంతంలో 22 మంది రెవిన్యూ సిబ్బందిపై కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి చర్యలు తీసుకున్న విషయం తెలిసిందే. తాజాగా 13 మంది తహసీల్దార్ లకు షోకాస్ నోటీసులు జారీ అయ్యాయి.

# ఊపందుకున్న మహానాడు

(మొదటి పేజీ తరువాయి)

కూడా ఆదివారం మధ్యాహ్నం 2 గంటలకు కడపకు చేరుకోనున్నారు. సభాప్రాంగణ అనంతరం మహానాడు నిర్వహణ సన్నాహాక సమావేశంలో పాల్గొనబోతున్నారు. ఈ సమావేశంలో ఉమ్మడి కడప జిల్లాకు చెందిన అధికార కూటమి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనబోతున్నారు. రాత్రికి కడపలోనే ఇన్చార్జి మంత్రి సవిత బస చేయనున్నారు. రెండోరోజు సోమవారం మహానాడు పనులను సమీక్షించిన తరువాత ఆర్ట్స్ కాలేజీ సమీపంలో నిర్మించనున్న స్టార్టప్ హబ్ భవన సముదాయ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారని తెలుస్తోంది. అదేవిధంగా రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి కూడా నేడు కడపకు రానున్నారు. ఆయన మధ్యహ్నం 2.30 గంటలకు కడపకు చేరుకుని మహానాడు ఏర్పాట్లపై జరిగే సమావేశంలో పాల్గొంటారు. అదేవిధంగా ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, కార్మికశాఖ మంత్రి వాసంతి సుభాష్, ముఖ్యమంత్రి కార్యక్రమాల కోఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్‌తో పాటు ఉమ్మడి కడప జిల్లా మంత్రి మండిపల్లి రామప్రసాద్‌రెడ్డి రానున్నారు. ప్రధానంగా మహానాడు ఏర్పాట్లపైనే చర్చించనున్నారు.

**పనులు పరిశీలించిన టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా...**

కాగా శనివారం కడప జిల్లా పబ్బాపురం వద్ద జరుగుతున్న మహానాడు కార్యక్రమం స్థల ఏర్పాట్లను రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ రావు పరిశీలించారు. ఈ సందర్భంగా పోలిట్ బ్యూరో సభ్యులు, కడప జిల్లా టీడీపీ అధ్యక్షులు రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డి, కమలాపురం ఎమ్మెల్యే పుత్ర కృష్ణ చైతన్య రెడ్డి మహానాడు ఏర్పాట్ల గురించి వివరించారు. ప్రాంగణంలోని మైదాన అభివృద్ధి, వేదికలు, సాంకేతిక సదుపాయాలు, భద్రతా ఏర్పాట్లపై పల్లా శ్రీనివాస్ రావు గారు వివరాలు తెలుసుకున్నారు. మహానాడును విజయవంతంగా నిర్వహించేందుకు ప్రణాళికాబద్ధంగా ఏర్పాట్లు కొనసాగుతున్నాయని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కార్యాచరణ అమలులో ఉందని వివరించారు. మహానాడును విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షిస్తున్నాము. ప్రతి చిన్న అంశాన్ని సమీక్షించి, అవసరమైన సూచనలు అందిస్తున్నాము, అని ఎమ్మెల్యే పుత్రా చైతన్యరెడ్డి, జిల్లా అధ్యక్షులు రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డి గారు పేర్కొన్నారు.

## సీఎం జిల్లా పర్యటన విజయవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

ఈ నెల 26 నుండి 29వ తేదీ వరకు జిల్లాలో పర్యటించనున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటనను ప్రోటోకాల్ నిబంధనల



మేరకు అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, జేసీ అదితిసింగ్, డిఆర్వో విశ్వేశ్వర నాయుడు లతో కలిసి.. జిల్లాలో ముఖ్యమంత్రి పాల్గొనే సికే.దిన్నె మండల పరిధిలోని పబ్బాపురం సమీపంలో ఏర్పాటు చేసే బహిరంగ సభా స్థలాన్ని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పరిశీలించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా పర్యటనలో భాగంగా విధులు కేటాయించిన అధికారులందరూ.. ప్రోటోకాల్ నిబంధనలను తూచా తప్పక పాటించాలన్నారు. ప్రధానంగా రాష్ట్ర మంత్రులతో పాటు హాజరయ్యే వివిధ హోదాల్లోని ప్రజాప్రతినిధులకు ప్రొటోకాల్ మేరకు అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలన్నారు. ముఖ్యమంత్రి పాల్గొనే సభా ప్రాంగణం, పరిసరాలలో పారిశుద్ధ్య పనులు పక్కాగా వుండాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి పాల్గొనే ప్రాంతాల్లో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా వుండాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. భద్రతా, పార్కింగ్ అంశాలలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా ముందస్తుగా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ప్రధానంగా విద్యుత్, రహదారులు, ట్రాఫిక్ నియంత్రణ, పారిశుధ్యం, ఏర్పాట్లతో పాటు పోలీసు, ఫైర్, ఏమర్జెన్సీ మెడికల్ సర్వీసెస్ ను కూడా అందుబాటులో ఉంచేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో కడప ఆర్డీవో జాన్ ఇర్విన్, డిపివో రాజ్యలక్ష్మి, డిఎంహెచ్ఓ డా. నాగరాజు, పోలీసు, ఫైర్ ఆఫీసర్ ధర్మా రావ్, విద్యుత్, ఆర్ అండ్ బి, పీఆర్ ఎస్ ఈ శ్రీనివాస రెడ్డి వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సహకారంతోనే స్వచ్ఛ ఆంధ్ర సాధ్యం







(మొదటి పేజీ తరువాయి)

బయటకు వదలకుండా ప్రభుత్వం సోక్ పిట్ ఏర్పాటు చేసుకునేందుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ తడి పొడి చెత్త పై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మక చేపట్టడం జరిగిందని. ఇందులో భాగంగా మే నెల లక్ష్యంగా ఎండ వేడిమిని తట్టుకునేది ఎలా (బీట్ ద హీట్) అనే అంశం పై అవగాహన కలిగించారు. బయట తిరిగేటప్పుడు ఎండ వేడిని తట్టుకునేందుకు టోపీలు ధరించాలన్నారు. ఎండలో పనిచేసేటప్పుడు ఎక్కువ శాతం త్రాగునీరు తీసుకోవాలన్నారు. గత 50 ఏళ్లుగా అతివృష్టి అనావృష్టి అవుతున్నాయన్నారు వీటి నివారణ భవిష్యత్తు తరాల కోసం ప్రతి ఇంటి ముందు రెండు మొక్కలు నాటి వాటిని పరిరక్షించినట్లయితే ఆ పచ్చదనానికి చల్లటి వాతావరంతోపాటు పరిపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని వారు తెలిపారు. గత నెలలో పాడైన ఎలక్ట్రానిక్ వస్తువుల వల్ల కలిగే నష్టాలు గురించి తెలుసుకోవడం జరిగిందని. పాడైన ఎలక్ట్రానిక్ వస్తు వుల వల్ల అనేక వ్యాధులు వ్యాప్తి చెందాయని ఈ సందర్భంగా గుర్తు వారు చేశారు. ప్రజలు, ప్రజాప్రతినిధులు అధికారులు నిబద్ధత పాటించినట్లయితే చెన్నూరు గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దవచ్చునని వారు తెలిపారు. అంతేకాకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన సూర్యఘర్ పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ పథకం ద్వారా 50% రాయితీతో ప్రభుత్వం సోలార్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అనంతరం గ్రామపంచాయతీ ఆవరణలో మొక్కలు నాటి నీరు పోశారు. అనంతరం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర నినాదంతో గ్రామపంచాయతీ కార్యాలయం నుండి పాత బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి బస్టాండ్‌లో మానవహారం ఏర్పాటు చేశారు.

అనంతరం సమీపంలోని దుకా ణాల వద్దకు వెళ్లి చెత్త బుట్టలు ఇచ్చారా. వాటిని ఉపయోగిస్తున్నారా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో భాగంగా చెన్నూ రుకు వచ్చిన కలెక్టర్ దృష్టికి మాజీ ఎంపిటిసి కె.విజయ భాస్కర్ రెడ్డి బస్టాండ్, జాతీయ రహదారి సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆదిత్య సింగ్, డిపిఓ రాజ్యలక్ష్మి, ఆర్డీవో జాన్ ఇర్విన్, డీఎంహెచ్వో నాగరాజు, ఎంపీపీ చర్ల సురేష్ యాదవ్, జడ్పీ సీఈఓ ఓబుల మ్మ, సర్పంచ్ వెంకటసుబ్బయ్య, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఈ ఏడుకొండలు, తహసీల్దార్ సరస్వతి, ఎంపీడీవో కిరణ్ మోహన్ రావు, ఏపీఓ శైలజ, ట్రాన్స్కో రామలింగారెడ్డి, ఏపీఎం వెంకటేష్, పంచాయతీ కార్యదర్శి రామసుబ్బారెడ్డి లతోపాటు పలు శాఖల అధికారులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## దువ్వూరు స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్రలో భాగంగా" బీట్ ద హిట్" కార్యక్రమం

### ఇంచార్జి ఎంపీడీవో హరికృష్ణ యాదవ్



**దువ్వూరు, మేజర్‌న్యూస్:** స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా బీట్ ద హిట్ అనే కార్యక్రమం నిర్వహించినట్లు ఇన్చార్జి మండల అభివృద్ధి అధికారి హరికృష్ణ యాదవ్ పేర్కొన్నారు.దువ్వూరు ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో 3వ శనివారం సందర్భంగా “స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర” కార్యక్రమం ర్యాలీ నిర్వహించినట్లు ఇంచార్జి ఎంపిడిఓ హరికృష్ణ యాదవ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా “ బీట్ ద హీట్ “ అనే థీమ్ తో వేసవిలో ఎండ వేడిమిని తట్టు కోవడానికి తీసుకువాల్సిన జాగ్రత్తలు, ఏర్పాట్లు గురించి ప్రజలలో అవగాహన కల్పించినట్లు అయన తెలిపారు.ఈ కార్య క్రమంలో భాగంగా మండల పరిషత్ కార్యాలయం ప్రాంగణంలో ప్రత్యేక మీటింగ్ ఏర్పాటు చేయడం. జరిగింది. ఎంపీడీవో కార్యాలయం నుండి బస్టాండ్ వరకు “ బీట్ ద హీట్ “ కార్యక్రమం పైన ర్యాలీ నిర్వహించడం జరిగింది.అలాగే మూడు రోడ్ల కూడలి వద్ద మానవ హారం నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు తెలిపారు. ఈ సందర్భంగా ప్రజలకు ఉద్దేశించి ఎంపీడీవో హరికృష్ణ మాట్లాడుతూ ప్రస్తుతం 43 డిగ్రీల ఉష్ణోగ్రత దాటుతున్నదని ఎండ వేడిమి కి తట్టుకోలేరు కనుక అత్యంత అవసరం అయితే మాత్రమే బయటికి రావాలని ఉండాలని ప్రజలకు తెలిపారు. ప్రతి ఒక్కరూ బయటికి వచ్చేటప్పుడు తనకు టోపీ గానీ లేక టవల్ గాని వేసుకోవాలని సూచించారు. ఎండాకాలంలో మంచినీరు ఎక్కువగా తాగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో దువ్వూరు సర్పంచ్ దండు చెంద్రాయుడు, ఉపాధి హామీ ఎపిఓ లక్ష్మీనారాయణ, ఐసిడిఎస్ సూపర్వైజర్ వరలక్ష్మి, ఉపాధి ఈసీ ఇందిరా ప్రియాంక,పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ, అగ్రికల్చర్ అసిస్టెంట్ రామ్ చరణ్, ఉపాధి హామీ సిబ్బంది, మండల పరిషత్ సిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ పై నిషేధం - జూన్ 1 నుండి మరింత కఠినం

**ఎర్రగుంట్ల రూరల్, మేజర్‌న్యూస్:** యర్రగుంట్ల నగర పంచాయతీ పరిధిలో పర్యావరణాన్ని రక్షించేందుకు, ప్లాస్టిక్ కారణంగా కలుగుతున్న మురికిని నివారించేందుకు జూన్ 1, 2025 నుండి అన్ని రకాల సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ఉపయోగంపై పూర్తి స్థాయి నిషేధం అమలులోకి వస్తుందని మున్సిపల్ కమిషనర్ శేష ఫణి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఒక ప్రత్యేక పత్రిక ప్రకటన విడుదల చేశారు. నగర పంచాయతీ పరిధిలో వ్యాపారస్తులు, షాపుల యజమానులు మరియు ప్రజలందరూ తమ రోజువారీ జీవితంలో ప్లాస్టిక్ కవర్లు, ప్లాస్టిక్ గ్లాసులు, స్ట్రా, ప్లేట్లు వంటి వస్తువుల వినియోగాన్ని పూర్తిగా మానుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ నిషేధాన్ని ఉల్లంఘించిన వారికి మున్సిపాలిటీ చట్టాల ప్రకారం జరిమానాలు విధించబడతాయని...అందరూ ప్రజలు, వ్యాపార సముదాయాలు సహకరించి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని పేర్కొన్నారు.

## గ్రామ పంచాయతీలలో స్వచ్ఛఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం




**జమ్మలమడుగు(మైలవరం). మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతినెల మూడో శనివారము స్వచ్ఛఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతున్నది అని మైలవరం ఎంపీడీవో రామచంద్రారెడ్డి తెలిపారు. మైలవరం మండలంలోనీ అన్ని గ్రామ పంచాయతీలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. దొమ్మరి నంద్యాల గ్రామపంచాయతీలో మైలవరం ప్రత్యేక అధికారి పిచ్చేశ్వరరావు పాల్గొన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటి తోపాటు పరిసరాల పరిశుభ్రత పాటించినప్పుడే స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర సాధ్యమవుతుంది.ఇండ్లలోని వ్యర్థాలను చెత్తాచెదాలను రోడ్డుపై వేయకూడదు గ్రామంలో ఇండ్ల వద్ద తడి చెత్త పొడి చెత్త వేరు చేసి హరిత రాయబార్లకు ఇవ్వవలెను. ఇంటి వద్ద వీధుల్లోనూ మొక్కలు నాటవలెను ప్రతి ఇంటి వద్ద ఇంకుడు గుంతలు కావలసినచో ప్రభుత్వం ఖర్చుతో నిర్మించుకోవచ్చు నీటిని పొదుపుగా వాడు కొనవలెను.ఎండ వేడిమిని తగ్గించుటకు ప్రజలకు అవగాహన కల్పించినది గ్రామంలో ర్యాలీ మరియు ప్రతిజ్ఞ చేయించడం జరిగినది. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## వేడిగాలులపట్ల అప్రమతంగా ఉండండి

### చైర్ పర్సన్, మార్పురి మేరి



**కమలాపురం, మేజర్‌న్యూస్ :** కమలాపురం పట్టణ ప్రజలు వేసవిలో వడ గాలులు తగలకుండా అప్రమత్తంగా ఉండాలని చైర్ పర్సన్ మార్పురి మేరీ తెలియచేసారు. కమలాపురం నగర పంచాయతీ వారి తరపున మూడవ శనివారం రోజు ఏర్పాటు చేసిన స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నందు ఆమె పాల్గొన్నారు. ప్రజలు తరచు ఎక్కువగా త్రాగు నీటిని సేవించాలని పలుచని లేత రంగులు గల కాటన్ దుస్తులు ధరించాలని తలపై ఎండ తగలకుండా గొడుగు లేదా టోపీ ని ఉపయోగించాలని ఎండ తీవ్రత అధికంగా ఉన్న సమయంలో ఇంటి వద్దనే ఉండాలని ఆమె తెలియచేసారు.
మునిసిపల్ కమీషనర్ పగడాల జగన్నాథం మాట్లాడుతూ ఎండ తీవ్రత ఉన్న సమయంలో ప్రజలు శ్రమతో కూడిన భారీ కార్యకలాపాలు చేపట్టకూడదని కచ్చితంగా పాదరక్షలు ధరించాలని వడ దెబ్బ తగిలిన వ్యక్తిని వీలైనంత తొందరగా దగ్గరలోని హాస్పిటల్ కి తరలించాలని ఆయన తెలియచేసారు.ఈ కార్యక్రమం లో ఆఫీస్ సిబ్బంది మెప్మా ఆర్ పి లు సచివాలయం సిబ్బంది తో స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు.పట్టణ ప్రజలకు ఒఆర్ ఎస్ ప్యాకెట్లను ఉచితంగా అందచేశారు. ఈ కార్యక్రమంలో శానిట్రైషన్ ఇన్స్పెక్టర్ బాలనరసింహులు, సిఓలు, ప్రజ్యోత్, లావణ్య మరియు మునిసిపల్ సిబ్బంది, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## పులివెందుల పట్టణంలో తిరంగా ర్యాలీ విజయవంతం చేయండి

**పులివెందుల మేజర్‌న్యూస్:** సోమవారం సాయంత్రం 5.00 గంటలకు పాత బస్ స్టాండ్ నుంచి పూల అంగళ్ల సర్కిల్ వరకు తిరంగా ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని, భారత సైన్యానికి సంఘీభావంగా జరిగే తిరంగా ర్యాలీలో రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా పులివెందుల ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు తీరంగా ర్యాలీని విజయవంతం చేయాలని పేర్కొన్నారు. ఈ ర్యాలీలో పులివెందుల ఎమ్మెల్యే మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని కడప పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డిని నియోజకవర్గ స్థాయిలోని స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులనందరిని పాల్గొని ర్యాలీని విజయవంతం చేయవలసినదిగా కూటమి నాయకులు కోరుతూ పిలుపునిచ్చారు.

## జాతరను శాంతియుతంగా జరుపుకోవాలి : డిఎస్పీ



**చెన్నూరు మేజర్‌న్యూస్ :** చెన్నూరులోని కెఓఆర్ కాలనీలో నేడు జరగనున్న ఎల్లమ్మ జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుతంగా జరుపుకోవాలని కడప డిఎస్పీ వెంకటేశ్వర్లు కోరారు. చెన్నూరు పోలీస్ స్టేషన్ ఆవరణంలో శనివారం సాయంత్రం చెన్నూరులోని ఇరు వర్గాల పెద్దలతో సీఐ కృష్ణా రెడ్డి ఆధ్వర్యంలో ఇరువర్గాల వారికీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ ఎల్లమ్మ జాతరలో భాగంగా పోతులూరి స్వామి ఊరేగింపులో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరక్కుండా ఉండేందుకు అందరూ సహకరించాలని జాతరలో ఎలాంటి సమస్యలు రాకుండా చూడాల్సిన బాధ్యత జాతర కమిటీ సభ్యుల పై ఉందన్నారు. జాతరను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని వారికి సూచించారు.జాతరను పర్యవేక్షించడానికి ఉన్నతాధికారులతో పాటు పోలీసులు బందోబస్తుగా ఉంటారని తెలిపారు.ఎల్లమ్మ దేవాలయం వద్ద కూడా అమ్మవారిని భక్తులు దర్శించేందుకు ఇబ్బందులు లేకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.మత సామరస్యానికి చెన్నూరు పెట్టింది పేరని కాబట్టి అందరూ సోదర భావంతో మెలిగి జాతర ప్రశాంతంగా జరిగేలా సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో ఇరు వార్గల పెద్దలు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆటోను ఢీకొన్న ట్రాక్టర్ ఒకరు మృతి



**మైదుకూరు, మేజర్‌న్యూస్ :** కడప జిల్లా మైదుకూరు మండలంలోని లెక్కల వారి పల్లె గ్రామంలో ఆటోను ఢీకొన్న మినుములు లోటుతో వెళుతున్న ట్రాక్టర్. కూలి పనులకు వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. నానుమానపల్లె గ్రామానికి చెందిన సుబ్బమ్మ చనిపోవడంతో ఐదు మందికి గాయాలు. గాయాలు అయిన వారిని 108 వాహనంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## సిఎస్ఐ చర్చ్ పదవ వార్షికోత్సవంలో పాల్గొన్నఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి



**జమ్మలమడుగు మేజర్‌న్యూస్:** జమ్మలమడుగు మండలంలోని పెద్ద దండ్లూరు గ్రామంలో సిఎస్ఐ చర్చ్ పదవ వార్షికోత్సవంలో జమ్మలమడుగు నియోజకవర్గ శాసనసభ్యులు ఆదినారాయణ రెడ్డి, తెలుగుదేశం పార్టీ నియోజకవర్గం ఇంచార్జ్ చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి,గ్రామ సర్పంచ్ రామానుజుల రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ నాగేశ్వర రెడ్డి గ్రామ ప్రజలు పాల్గొని వార్షికోత్సవాన్ని జయప్రదం చేశారు.

## పారిశుధ్యం పై దృష్టి పెట్టండి, ప్రజలను రోగాల బారి నుండి కాపాడండి

### డాక్టర్ సర్రెడ్డి తులసి రెడ్డి,ధ్రువ కుమార్ రెడ్డి



**వేంపల్లె, మేజర్‌న్యూస్ :** వేంపల్లి మేజర్ గ్రామ పంచాయతీ పారిశుధ్యం పై దృష్టి పెట్టండి,ప్రజలను రోగాల బారి నుండి కాపాడండి అని రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్. తులసి రెడ్డి, పులివెందుల అసెంబ్లీ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కర్త ధ్రువ కుమార్ రెడ్డి వేంపల్లి గ్రామ పంచాయతీ పాలక మండలికీ,పంచాయితీ రాజ్ అధికారులకు,పంచాయితీ రాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ కు,ముఖ్య మంత్రి కి విజ్ఞప్తి చేశారు. పులివెందుల నియోజకవర్గంలో వున్న వేంపల్లి గ్రామ పంచాయతీ మేజర్ పంచాయితీ.దాదాపు 50 వేల జనాభా వుంటుంది. గత కొంత కాలంగా వేంపల్లి లో పారిశుధ్యం పడకేసింది. అధ్వాన్నంగా తయారైంది. కాంట్రాక్టు పారిశుధ్య సిబ్బంది 78 మంది వున్నారు.వీరికి 5 నెలలుగా జీతాలు యివ్వడం లేదు. అందువల్ల పారిశుధ్య సిబ్బంది తమ విధులు సక్రమంగా నిర్వర్తించడం లేదు. జీతాలు యివ్వని కారణంగా పంచాయితీ పాలక మండలికీ,అధికారులకు పారిశుధ్య సిబ్బంధి చేత విధులు నిర్వహింప చేసే నైతిక అర్హత కోల్పోయారు. పర్యవసానంగా గ్రామం లో పారిశుధ్యం అద్వాన్నంగా తయారయింది. మురుగు నీటి కాలువలు చెత్తా చెదారం తో పూడి పోయాయి. మురికి నీరు రోడ్ల పై ప్రవహిస్తోంది. రోడ్ల మీద ఎక్కడ చూచినా మురికి నీరు, చేత్త కుప్పలే దర్శనమిస్తున్నాయ్.రు1.40 కోట్లతో నిర్మించిన రైతు బజార్ శాఖల మధ్య సమన్వయం లేక ప్రారంభానికి నోచుకోలేదు. ముఖ్య మంత్రి చంద్రబాబు, పంచాయితీ రాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర అని గొప్పలు చెప్పడమే తప్ప ఆచరణలో శూన్యం అని ధ్వజమెత్తారు. వెంటనే కాంట్రాక్ట్ పారిశుధ్య సిబ్బంది కి జీతాలు చెల్లించాలని, వారి చేత విధులు సక్రమంగా నిర్వర్తింప చేయాలని తులసి రెడ్డి, ధ్రువ కుమార్ రెడ్డి ప్రభుత్వానికి సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ సుబ్రమణ్యం, వేంపల్లి మండల శాఖ అధ్యక్షుడు రామ కృష్ణ, రామాంజనేయ రెడ్డి, వెంకటేష్, మహబూబ్ బాషా, ఉత్తన్న, బద్రి,వేమయ్య, వేమా నాగరాజా, నాగరాజు, రమణ, వినయ్,రవి,సాయి, తదితరులు పాల్గొన్నారు.

# ముంబై సదస్సులో డా.జహంగీర్ బాషా ప్రదర్శనపై ప్రశంసలు

## కీళ్ల మార్పిడి నూతన సాంకేతిక పద్ధతుల శిక్షణ పూర్తి

**కడప టౌన్, మేజర్‌న్యూస్:** ప్రముఖ రోబోటిక్ జాయింట్ రీప్లేస్మెంట్ సర్జన్ డాక్టర్ యస్. జహంగీర్ భాష ముంబైలో వెలిస్ రోబోటిక్ జాయింట్ రీప్లేస్మెంట్ సర్జరీ లేటెస్ట్ టెక్నాలజీ కాన్ఫరెన్స్‌కు హాజరై విజయవంతంగా శిక్షణ పూర్తి చేసుకుని ఆదివారం కడప నగరానికి తిరిగి రానున్నారు. రాయలసీమలోనే మొట్టమొదటి అడ్వాన్స్ లేటెస్ట్ రోబోటిక్ కీళ్ల మార్పిడి సర్జన్‌గా డాక్టర్ ఎస్.జహంగీర్ భాషా ప్రసిద్ధి గాంచారు. భారతదేశంలోని అతి కొద్దిమంది ప్రముఖ రోబోటిక్ కీళ్ళ మార్పిడి సర్జన్లకు ముంబైలో నిర్వహించిన ఈ సదస్సుకు కడప నగరం నుంచి డాక్టర్ జహంగీర్ భాష హాజరు కావడం పట్ల జేబీ హాస్పిటల్ సీఈవో డాక్టర్ అన్నారెడ్డి జయ భారతి, జేబీ హాస్పిటల్ సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. రాయలసీమలోనే ప్రప్రథమంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, రోబో అసిస్టెడ్ కీళ్ల మార్పిడి శస్త్రచికిత్సలు జేబీ హాస్పిటల్ లో డాక్టర్ జహంగీర్ భాష నిర్వహించారు.ప్రపంచంలోనే కీళ్ల మార్పిడిలో 40 సంవత్సరాల పై అనుభవం కలిగిన జాన్సన్ అండ్ జాన్సన్ కంపెనీ చేత చేయబడిన అత్యాధునిక లేటెస్ట్ టెక్నాలజీ కలిగిన రోబో వెలిస్ రోబో అని చెప్పవచ్చు.. అంతేకాకుండా స్టేట్ ఆఫ్ ఆర్ట్, ఫాస్ట్ ట్రాక్ కీళ్ల మార్పిడి కలిగిన ఏకైక హాస్పిటల్‌గా జె.బి హాస్పిటల్ పేరు గాంచింది.శనివారం ముంబై నుంచి చరవాణిలో డాక్టర్ జహంగీర్ భాషా మాట్లాడుతూ ముంబైలో జరిగిన కాన్ఫరెన్స్‌లో తాను కీళ్ల మార్పిడి టెక్నిక్ ను అక్కడ ప్రదర్శించడం సంతోషంగా ఉందన్నారు.పలువురు సీనియర్ సర్జన్లు ప్రశంసించడం మరిచిపోలేని అనుభూతి కలిగిందని చెప్పారు.ఇదే సదస్సులో ఇంకా కాలానుగుణంగా కొత్త సాంకేతికతను అందిపుచ్చుకున్నట్లు తెలిపారు. నూతన సాంకేతిక విధానాలను నేర్చుకోవడం జరిగిందన్నారు. రోబో ద్వారా మోకాళ్ల కీళ్ల మార్పిడి రాయలసీమ ప్రాంత ప్రజానీకానికి అతి తక్కువ ధరకే చేసేందుకు శాయశక్తుల కృషి చేస్తున్నట్లు వివరించారు. ఈ విధానం ద్వారా100 శాతం ఖచ్చితత్వంతో కూడిన మోకాళ్ళ మార్పిడి సర్జరీలు చేస్తున్నట్లు చెప్పారు.తద్వారా అతి తక్కువ కోత, వేగవంతమైన రికవరీ సమయం, చీము పట్టకుండా ఆంటీబయాటిక్ సిమెంట్ యాంటిబయాటిక్ కుట్లు వాడుతున్నామని తెలిపారు. స్టెయిన్ లెస్ స్టీల్ కోటెడ్, ల్యామినార్ ఎయిర్ ఫ్లో ఆపరేషన్ థియేటర్లలో కేవలం అరగంటలోనే ఆపరేషన్లు చేస్తున్నామన్నారు. రెండు రోజుల ముంబై పర్యటన విజయవంతంగా కొనసాగిందన్నారు.జేబీ హాస్పిటల్ ను రాయలసీమలోనే మొట్టమొదటి అడ్వాన్స్ లేటెస్ట్ రోబోటిక్ కీళ్ల మార్పిడి శస్త్ర చికిత్సల కేంద్రంగా తీర్చిదిద్దామని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ఎప్పటికప్పుడు ఆర్థోపెడిక్ విభాగంలోనూ అలాగే కీళ్ల మార్పిడి నందు ఎప్పటికప్పుడు లేటెస్ట్ టెక్నాలజీని అందుకుని సీమ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్నామని వివరించారు.




# స్వచ్ఛ ఆంధ్రా స్వర్ణాంధ్రా బీట్ ది హిట్ కార్యక్రమం

## ప్లాస్టిక్ వినియోగాన్ని ఆపాలి




**పులివెందుల మేజర్‌న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ ఆంధ్రా స్వర్ణాంధ్రా "బీట్ ది హిట్" కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ డి.రాముడు మున్సిపల్ చైర్మన్ డా.వి. వర ప్రసాద్ రాష్ట్ర హజ్ కమిటీ డైరెక్టర్ మహబూబ్ బాషా,బి. జె. పి.నాయకులు శశి భూషణ్ రెడ్డి, లు వార్డు సచివాలయతో కలిసి స్థానిక బాకరాపురం నందు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అర్బన్ హెల్త్ సెంటర్ నందు మొదట మొక్కలు నాటి అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన చలివేంద్రమును ప్రారంభించారు.అనంతరం మానవ హారంగా ఏర్పడి స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు వడదెబ్బ తగలకుండా ఎండాకాలంలో ఎక్కువ నీటిని తాగాలని, సూర్య కిరణాలు మీద పడకుండా గొడుగులు ఉపయోగించాలని, చక్కెర పానీయాలను నివారించాలని, నీడలో విశ్రాంతి తీసుకోవాలని పేర్కొన్నారు. అదేవిధంగా ప్లాస్టిక్ వినియోగాన్ని ఆపాలని, ప్లాస్టిక్ వాడకం వలన మన భూమి కాలుష్యం అవుతుందని, ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మించాలని ప్రజలందరికీ తెలియజేశారు.అనంతరం రోడ్లను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ చంద్రమౌళి, కౌన్సిలర్ రాజశేఖర్, శ్రీరాములు వార్డు సచివాలయ సిబ్బంది, మెప్మా సిబ్బంది, ఏ.ఎన్.ఎమ్‌లు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీనరసింహస్వామికి భక్తిశ్రద్ధలతో విశేష పూజలు...!

## పెంచలయ్య స్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు...





**బద్వేల్, మేజర్‌న్యూస్ :** నియోజకవర్గం వల్లేరవారి పల్లె గ్రామంలో వెలిసిన స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో భక్తిశ్రద్ధలతో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామివారికి విశేషపూజాభిషేకాలను నిర్వహించినట్లు ఆలయ అర్చకులు పెంచలయ్య స్వామి తెలిపారు.దేవస్థానం నందు వైశాఖమాసం మూడవ శనివారం సందర్భంగా స్వామివారికి సూర్యోదయం అభిషేకాలు ప్రత్యేక పూజది కార్యక్రమం నిర్వహించారు. స్వామివారి అభిషేకా అనంతరం దేవతామూర్తులవారి మూలవిరాటికి పలు పూలమాలలతో స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు కన్నుల పండుగగా దర్శనభాగ్యం కలిగించారు. స్వామివారు ప్రత్యేక అలంకరణలో ఉన్న లక్ష్మీ నరసింహ స్వామిని భక్తులు కన్నుల పండుగ దర్శించుకుని తరించారు. అనంతరం స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామి కార్యక్రమాన్ని దూర ప్రాంతంలో ఉన్న భక్తులకువీడియో కాల్ ద్వారా స్వామివారి పూజాది కార్యక్రమాలను పలువురు ప్రముఖులు,జబర్దస్త్ ఆర్టిస్టులు,దర్శించుకున్నారు, హాజరైన భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేయడం జరిగింది.ఆలయ పూజారి పెంచలయ్య ఆధ్వర్యంలో కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది.ప్రతి వారం జరిగే ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తులు హాజరవుతారు. స్థానికులే కాకుండా స్థానికేతరులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. ప్రధానంగా స్వామిని దర్శించుకోవడం వల్ల పూర్వజన్మ పాప కర్మలు, పితృశాప దోషాలు, గండాంతర దోషాలు కూడా తొలగిపోతాయి. అదేవిధంగా మనకు ఉన్నటువంటి ఎన్నో బాధల నుంచి విముక్తి కలిగి మనసుకు మనశ్శాంతి, ప్రశాంతత కలుగుతుంది.లక్ష్మీనరసింహస్వామి భక్తులు ప్రతి ఒక్కరు స్వామి వారి అభిషేక కార్యక్రమంలో పాల్గొని స్వామివారి అభిషేకాన్ని వీక్షించి స్వామివారి సంపూర్ణ ఆశీర్వచనం పొందగలరని తెలియజేసారు, వల్లెరవారి పల్లె గ్రామానికి చెందిన గుర్రంపాటి. వెంకట్ రెడ్డి ధర్మపత్ని లక్ష్మీదేవి వీరి కుటుంబ సభ్యులు అన్న ప్రసాదం కైంకర్యం నిర్వహించారు,ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు గ్రామ ప్రజలు పెద్దలు పాల్గొనడం జరిగినది.

# రూ. 2.50 కోట్లు ముట్టజెబితే చైర్మన్ పదవి ఇచ్చారు

**మైదుకూరు, మేజర్‌న్యూస్ :**మున్సిపల్ చైర్మన్ పదవి కోసం రూ. 2కోట్లు ముట్టజెబితే చైర్మన్ పదవి ఇచ్చారని మాచునూరు చంద్ర మైదుకూరు మాజీ ఎమ్మెల్యే రఘరామి రెడ్డిపై మండిపడ్డాడు. మున్సిపల్ చైర్మన్ మాచునూరు చంద్ర వైకాపాకు రాజీనామ చేసిన విషయంపై మాజీ ఎమ్మెల్యే రఘురామి రెడ్డి విలేకరుల సమావేశంలో మైదుకూరు మున్సిపల్ చైర్మన్ మాచునూరు చంద్రపై విమర్శలు చేయడంపై మాచునూరు చంద్ర సోమవారం విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యేపై తీవ్రంగా విమర్శలు చేశారు. చైర్మన్ పదవి కోసం కోట్ల రూపాయల డబ్బులు మాజీ ఎమ్మెల్యేకి ముట్ట చెప్పానన్నారు. డబ్బు తీసుకుని పదవి ఇవ్వడం రాజకీయమా? వ్యాపారమా? మీరే చెప్పాలంటూ మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డిని ప్రశ్నించారు. పార్టీ గుర్తుపైనే నేను గెలిచాను. చైర్మన్ పదవి కోసం ముగ్గురు పోటీలో ఉన్నారని నీకు ఇవ్వాలంటే రూ. 2.50 కోట్లు ముట్టజెప్పాలని అతని అనుచరులు పంపి తన దగ్గర డబ్బులు తీసుకున్నాడని ఎమ్మెల్యేపై విమర్శించారు. తనను పొమ్మని పొగ పెట్టి పోయేందుకు కారణం నీవు కాదా అని మాజీ ఎమ్మెల్యేపై విమర్శించారు. కాదని నేను చెప్పడం లేదన్నారు. మున్సిపాలిటీలో 24 వార్డులలో పోటీ చేస్తే... కేవలం 11 స్థానాలలోనే ఎందుకు గెలిచారో సమాదానం చెప్పాలన్నారు.

# స్మశాన వాటిక అభివృద్ధి పనులకి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే



ఖాజీపేట మేజర్ న్యూస్ : ఖాజీపేట మండలంలోని ఏటూరు గ్రామంలోని స్మశాన వాటిక అభివృద్ధి పనుల నిర్మాణానికి మైదుకూరు ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్ శనివారం నాడు శంకు స్థాపన చేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ వ్యక్తి బతికున్నప్పుడు ఎలా బ్రతికినా చనిపోయినప్పుడు అంతిమ సంస్కారాలు సవ్యంగా జరగాలన్నటువంటి ఆకాంక్షతో గత ఎన్నికల్లో స్మశాన వాటికల అభివృద్ధికి హామీ ఇచ్చాననీ, ఆ హామీని నేడు కార్యరూపం దాల్చి పైలెట్ ప్రాజెక్టుగా మైదుకూరు నియోజక వర్గంలో దాదాపు 25 గ్రామాల్లో స్మశాన వాటికల అభివృద్ధికి ఐదు కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయించడం జరిగిందన్నారు. ఒక్కో స్మశాన వాటికకు 20 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులు చేయడం జరుగుతుందనీ, స్మశాన వాటికల్లో ఆక్రమణలు తొలగించటం, చుట్టూ కంచె ఏర్పాటు చేయటం, స్నానపు గదులు, నీటి వసతి, ప్లాట్ఫారం తదితర పనులు చేయనున్నట్లు తెలిపారు. రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి పనులు కొనసాగుతాయని అవినీతి రహిత అభివృద్ధి అనేది తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో జరుగుతుందనీ తెలిపారు. ఖాజీపేట మాజీ ఉప మండల అధ్యక్షుడు బొగ్గుల చంద్రఓబుల్ రెడ్డి మాట్లాడుతూ గౌరవ పుట్టా సుధాకర్ యాదవ్ ఎన్నికల నాడు స్మశాన వాటికల అభివృద్ధికి ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ అందుకు సంబంధించిన పనులను నేడు ప్రారంభించడం అందులో పైలెట్ ప్రాజెక్టు కింద మా ఏటూరు గ్రామాన్ని ఎన్నుకోవడం మాకు సంతోషదాయకమనీ అందుకు గ్రామ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున తెదేపా శ్రేణులు, నాయకులు, ప్రజలు, అధికారులు పాల్గొన్నారు.

# పైలెట్ ప్రాజెక్టు కింద 25 గ్రామాల్లో స్మశాన వాటికల నిర్మాణాలు

## ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** పైలెట్ ప్రాజెక్టు కింద తొలి దశలో మైదుకూరు నియోజవర్గంలోని అన్ని మండలాల్లో మండలానికి ఐదు చొప్పున మొత్తం 25 స్మశాన వాటికలభివృద్ధికి ఐదు కోట్లు నిధులను ప్రభుత్వం మంజూరు చేసిందని మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ తెలిపారు. శనివారం మండల పరిధిలోని బుక్కాయపల్లె గ్రామంలో ఉపాధి హామీ పథకం ద్వారా స్మశాన వాటికకు మైదుకూరు శాసనసభ్యులు పుట్ట సుధాకర్ యాదవ్ భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్కోక స్మశాన వాటికకు దాదాపు 20 లక్షలు నిధులతో నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు.. స్మశానానికి, చుట్టూకంచె, స్నానపు గదులు, రూము, నీటి సౌకర్యం తదితర వాటిని ఏర్పాటు చేయనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలోఉపాధి హామీ ఏపీ డి సుబ్బారెడ్డి, ఇంచార్జి ఎంపీడీవో హరికృష్ణ, డిప్యూటీ తహసిల్దార్ వేణుగోపాల్, నీటి సంఘం అధ్యక్షులు, టిడిపి నాయకులు చెన్నక్క గారి సుబ్బారెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు చిన్నక్క గారి సిద్ధారెడ్డి, టిడిపి నాయకులు మిల్లు శ్రీనివాసులు యాదవ్, పి.ప్రతాప్ నాయుడు, గంగి రెడ్డి గారి భాస్కర్ రెడ్డి, పోలిమేర అమర్నాథ్ రెడ్డి, పోలు రామ మోహన్ రెడ్డి, ఉపాధి హామీ ఎపిఓ లక్ష్మీనారాయణ, ఈసీ ఇందిరా ప్రియాంక, పంచాయతీ కార్యదర్శులు, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

# పలు స్మశానవాటికలకు ఎమ్మెల్యే భూమిపూజ



చాపాడు మేజర్ న్యూస్ : చాపాడు మండల పరిధిలోని అన్నవరం ఎస్సీ కాలనీ, బద్రిపల్లె గ్రామాలలో శనివారం ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ స్మశాన వాటికలకు భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రతి గ్రామములో స్మశాన వాటికలను అభివృద్ధి చేస్తానని మాట ఇచ్చానని ఆ మాట ప్రకారం నేడు ప్రతి గ్రామంలో 20 లక్షల రూపాయలతో స్మశాన వాటికలు నిర్మించుటకు భూమి పూజ కార్యక్రమం మొదలుపెట్టామన్నారు. నాడు ఇచ్చిన హామీకి.. నేడు చాపాడు మండలం అన్నవరం గ్రామం లోని స్మశాన వాటిక అభివృద్ధి పనుల భూమి పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ పాల్గొన్నారు. అలాగే నియోజకవర్గంలోని స్మశాన వాటికల అభివృద్ధికి 5 కోట్ల నిధులు మంజూరు చేపించామని ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ తెలిపారు. పైలెట్ ప్రాజెక్టు కింద తొలి దశలో 25 గ్రామాల్లో స్మశాన వాటికల అభివృద్ధి చేస్తామన్నారు. అందులో భాగంగా శనివారం అన్నవరం ఎస్సీ కాలనీ, భద్రపల్లె గ్రామంలొ భూమి పూజ చేశా మన్నారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారి రమకుమారి, ఎంపీడీవో వీర కిషోర్, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పల్లవోలు సుధాకర్ రెడ్డి, చాపాడు మాజీ మండల అధ్యక్షుడు యాపర్ల వెంకటసుబ్బారెడ్డి, పల్లవోలు ప్రభాకర్ రెడ్డి, మిల్లు శ్రీను, ఎలక్ట్రికల్ ఏఈ రామభద్రయ్య టిడిపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# తాత్కాలిక హుండీ ద్వారా రూ5.42 లక్షల ఆదాయం



రాజుపాళెం, మేజర్ న్యూస్: వెల్లాల శ్రీ చెన్నకేశవ సంజీవరాయ స్వామి బ్రహ్మోత్సవాలకు సంబంధించి తాత్కాలికంగా ఏర్పాటుచేసిన హుండీ ద్వారా రూ5,42, 314 లక్షల ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈవో కె.వి.రమణ తెలిపారు ఆలయం ఆవరణంలోని ధ్యాన మందిరంలో దేవాదాయ శాఖ జిల్లా సహాయ కమిషనర్ జి మల్లికార్జున ప్రసాద్ పర్యవేక్షణ భక్తుల ఆధ్వర్యంలోఈ హుండీ లెక్కింపు జరిగిందన్నారు ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో బ్రహ్మోత్సవాల కమిటీ సభ్యులు గంగిరెడ్డి లక్ష్మీనారాయణ రెడ్డి మండల టిడిపి నాయకులు దుద్దేల సుబ్బిరెడ్డి ఆలయ మాజీ చైర్మన్ సుంకు గారి రామ సుబ్బారెడ్డి సూర్యనారాయణ రెడ్డి యన్నం భూపాల్ రెడ్డి అర్చకులు భక్తులు పాల్గొన్నారు

# నేటి నుండి సింగరాయపల్లెలో నిత్య సహాయ మాత దశాబ్ద మహోత్సవాలు

కలసపాడు మేజర్ న్యూస్,: కలసపాడు మండలంలోని శింగరాయపల్లె గ్రామంలో 18, 19, 20 మే 2025 ఆది, సోమ, మంగళ వారాలలో ఓ విశ్వ జనని మీ విశ్వాసముతో మీ విజ్ఞానముతో మమ్ము విజయవంతముగా మా శింగరాయపల్లె గ్రామమును నడిపి మమ్ము కాచి, కాపాడి రానున్న కాలములో మీ మాతృత్వ ప్రేమను మాలో నింపి మీ దివ్య కుమారుడైన పునరుత్థాన క్రీస్తు దీవెనలు మా పై కురిపించమని ప్రార్థించమని దీన మనసుతో అర్థిస్తున్నామని సింగ రాయ పల్లె గ్రామ ప్రజలు కలసపాడు విశారణ గురువు రెవరెండ్ కొత్తపల్లె జోసెఫ్ మనోహర్ పిలుపు నిచ్చారు. ఈ రోజు ఆదివారంసాయంత్రం 5-00 గం?లకు పుర వీధులగుండా నిత్య సహాయమాత స్వరూపముం గ్రామం లో ఘనంగా ఊరేగింపు.7-00 గం౹ఎలకు స్వస్థత ప్రార్థనలు గురుశ్రీ ముండ్లపాటి వరప్రసాద్, పాస్టల్ సెంట్రల్ డైరెక్టర్19-5-2025 వతేది సోమవారం శ్రీశ్రీశ్రీ మహామణ సగినాల పాల్ ప్రకాష్ బిషప్ డి.డి. ఉదయం 10-00 గంలకు కోలాట ములతో,పుర వీధుల్లో ఊరేగింపు కలదు, ఉదయం 11-00 గంటలకు దివ్య బలిపూజ : శ్రీశ్రీశ్రీ మహాఘణ నగినాల పాల్ ప్రకాష్ బిషప్ డీడీ తండ్రిని మధ్యాహ్నం 1-00 గం. లకు అన్నదానం దాతలు శ్రీపల్లె హరి ఓబుల్ రెడ్డి, శ్రీ గంగసాని ప్రసాద్ రెడ్డి మధ్యాహ్నం 2-00 గం?లకు భజన కార్యక్రమం కలదులి.20-5-2025 వతేది మంగళవారం ఉదయం 9-00 గంటలకు బండపందెం కలదు.1వ బహుమతి రు. 1,00,000, 2వ బహుమతి రు. 50,000, 3వ బహుమతి రు. 30,000/- 4వ బహుమతి రు. 20,000, 5వ బహుమతి రు. 10,000, శింగరాయపల్లె గ్రామస్తులు మధ్యాహ్నం 2-00 గం?లకు శింగరాయపల్లె గ్రామ ప్రజలచే కోలాటం జరుపబడును. 18.19.20. తేదీలలో మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం కలదని గ్రామ పెద్దలు తెలిపారు ఈ ధైవ కార్యం లో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసి ధైవ ఆశీస్సులు పొందగలరని కోరారు.

# ఘనంగా వాయు పుత్రుని తిరుణాల మహోత్సవం

## బండలాగుడు పోటీలను ప్రారంభించిన టిడిపి హరిప్రసాద్



ఖాజీపేట మేజర్ న్యూస్: మండలంలోని ముత్తులూరు పాడు గ్రామంలో వెలసిన వాయు పుత్రుడు, అంజనీ కుమారుడు శ్రీ ఆంజనేయ స్వామి తిరుణాల మహోత్సవం శనివారం అత్యంత వైభవంగా జరిగింది. తెల్లవారుజామున స్వామివారికి అర్చకులు పూజలు నిర్వహించి, స్వామివారిని ప్రత్యేకంగా అలంకరింప చేసి, భక్తులకు దర్శన భాగ్యం కల్పించగా, కాయ, కర్పూరాలు సమర్పించి, స్వామివారి చల్లంగా చూడాలని, భూత, ప్రేత, పిశాచాల నుండి కాపాడాలని వేడుకున్నారు. కొందరు భక్తులు స్వామివారికి ఆకు పూజలు నిర్వహించి, ముగ్గులు తీర్చుకున్నారు. వృషభరాజముల రాతి దూల పోటీలను తెలుగుదేశం పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు బాలిశెట్టి హరిప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ఇటువంటి దైవ కార్యాలు నిర్వహించడం వల్ల శుభాలు చేకూరడంతో పాటు ఐక్యత భావం ఏర్పడుతుందన్నారు. అనంతరం అర్చకులు స్వామివారి తీర్థ ప్రసాదాలు అందించి, హరిప్రసాద్ను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు భరత్ కుమార్, గ్రామ సర్పంచ్, బలిజ సోదరులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# గండి ఆలయంలో మహా కుంభాభిషేకం నిర్వహించాలి



చక్రాయపేట మేజర్ న్యూస్: గండి క్షేత్రంలోని వీరాంజనేయ స్వామి ఆలయానికి మహా కుంభాభిషేకం నిర్వహించాలని పునులు రచయిత నాగదాసరి మునికుమార్ పేర్కొన్నారు. శనివారం ఆయన గండి క్షేత్రంలో జరుగు తున్న ఆలయ పున నిర్మాణ పనులను గండి చైర్మన్ కావలి కృష్ణతేజతో కలిసి పరిశీలించారు. స్వామివారి ఆలయ పరిపాలన చేయడం ఆలయ ఆచారాలు కాపాడడం భక్తుల మనో భావాలను గౌరవించడం ఆంధ్రప్రదేశ్ దేవాదాయ ధర్మాదాయ శాఖ వారికి చేతకాక పోతే 1987/30: సెక్షన్ 145 ప్రకారం హిం దూ సంఘాలకు గండి క్షేత్రాన్ని ఇచ్చేయాలని దేవు నికి మేము పూజలు చేసుకుంటామన్నారు. ఆలయం చుట్టూ ద్వార పాలకులు పంట వాహా నం ధ్వజ స్తంభం బలిపీఠములను ఏర్పాటు చేసి అష్ట బంధన మహా కుంభాబి షేకం నిర్వహించి సామాన్య భక్తులకు స్వామివారి మూలమూర్తి దర్శనం కల్పించాలన్నారు. ఆలయ కుంభాభిషేకం ఆలస్యం చేస్తే గండి క్షేత్రం ఆలయ ఈవో వెంకట సుబ్బయ్య జిల్లా ఎండోమెంట్ ఆఫీసర్ డిప్యూటీ కమిషనర్ రీజినల్ జాయింట్ కమిషనర్ తగు అధికారులపై ఎండోమెంట్ చట్టం సెక్షన్ -37,86 ప్రకారం చట్టపరమైన శిక్షలు శాఖ పరమైన శిక్షలు క్రమశిక్షణ చర్యలు సంబంధిత అధికారులకు వర్తించే విధంగా ఆంధ్రప్రదేశ్ ఎండోమెంట్ ద్వారా అమలు చేపిస్తామన్నారు. కలెక్టర్‌కు సర్వోన్నత అధికారులు ఉన్నాయని దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులతో సమీక్షించి వచ్చే శ్రావణ మాసాలలోపు ఆలయ పున ప్రారంభించి భక్తులకు మూలమూర్తి దర్శనం కల్పించాలన్నారు. ఇందులో రాజకీయ పార్టీలో జోక్యం చేసుకోకూడదని హితువు పలికారు

# అక్రమ కట్టడాలు తొలగింపు తహసిల్దార్ శ్రీవాణి



కడప మేజర్ న్యూస్

మండల పరిధిలోని తోలగంగానపల్లి సమీపంనందు వంక పోరంబోకులో అక్రమంగా నిర్మించిన కట్టడాన్ని కూల్చి వేసిన రెవెన్యూ సిబ్బంది, నలిపిరెడ్డిపల్లికి చెందిన నేత 30 సెంట్లు వంక పోరంబోకు స్థలాన్ని ఆక్రమించి అక్రమ కట్టడాలు నిర్మించారని సర్వే నెంబర్ 87లో అక్రమ కట్టడాలను గుర్తించిన రెవెన్యూ అధికారులు శనివారం జెసిబితో కూల్చి వేశారు, ఈ సందర్భంగా తాసిల్దారు శ్రీవాణి మాట్లా డుతూ వంక పోరంబోకులో అక్రమం గా నిర్మాణాన్ని నిర్మించడంతో గుర్తించి నిర్మాణాన్ని కూల్చివేయడం జరిగిందన్నారు..

# పోలీస్ సిబ్బంది ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి

## జిల్లా పోలీస్ సంక్షేమ ఆస్పత్రిలో అత్యాధునిక సెల్ ప్రారంభించిన ఎస్పీ



కడప క్రైమ్ - మేజర్ న్యూస్ పోలీస్ సిబ్బంది ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించి క్రమం తప్పక వైద్య పరీక్షలు చేయించుకోవాలని, తగిన చికిత్స తీసుకుని సంపూర్ణ ఆరోగ్యవంతులు కావాలని జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్ పేర్కొన్నారు. శనివారం నగరంలోని జిల్లా పోలీస్ సంక్షేమ ఆస్పత్రిలో రూ. 4.5 లక్షలతో పోలీస్ సంక్షేమం లో భాగంగా నూతనంగా ఏర్పాటు చేసిన అత్యాధునిక సెల్ కౌంట్ అనలైజర్ మిషన్( కంప్లీట్ బ్లడ్ పిక్చర్ మిషన్) ను జిల్లా ఎస్పీ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మిషన్ పనితీరును యూనిట్ డాక్టర్ మేరీ సుజాత ను అడిగి తెలుసుకున్నారు. సెల్ కౌంట్ మిషన్ ద్వారా ఉచితంగా పోలీస్ సిబ్బందికి, వారి కుటుంబాలకు పలు రకాల ప్రాణాధార రక్త పరీక్షలు ఉచితంగా అందుబాటులో ఉంటాయన్నారు. హిమోగ్లోబిన్, బ్లడ్ ప్లేట్ లెట్స్, తెల్ల రక్త కణాలు, ఇతరత్రా రక్త పరీక్షలు చేయించుకుని, అవసరమైన చికిత్స తీసుకోవాలని సూచించారు. జిల్లా ఎస్పీ పోలీస్ సిబ్బంది ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించి బయట ఖరీదైన రక్త పరీక్షలను నేటి నుండి పోలీస్ సిబ్బందికి వారి కుటుంబ సభ్యులకు అందుబాటులోకి తేవడం పట్ల పోలీస్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు దూలం సురేష్ హర్షం వ్యక్తం చేశారు. పోలీస్ సిబ్బంది తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉచితంగా కార్యక్రమంలో అదనపు ఎస్.పి (పరిపాలన) కె.ప్రకాష్ బాబు, ఆర్.ఐ లు టైటస్, వీరేష్, శ్రీశైల రెడ్డి, యూనిట్ డాక్టర్ మేరీ సుజాత, ఆర్.ఎస్.ఐ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## సగిలి బసిరెడ్డి నేత్రదానం ఇద్దరు అంధులకు చూపు



**పులివెందుల మేజర్‌న్యూస్:** పులివెందుల పట్టణంలోని సగిలి బసిరెడ్డి (79) శనివారం మరణించడంతో ఆయన కుమారులు శ్రీధర్ రెడ్డి, శశిధర్ రెడ్డి, కోడళ్ళు అనిత, శిరీష, మనవళ్లు, మనవరాళ్లు యశ్వంత్, శ్రీనిజ, కౌశిక్, తన్వీలు నేత్రదానానికి అంగీకరిస్తూ జిల్లా అంధత్వ నివారణ సంస్థ, స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం అధ్యక్షులు రాజులకు సమాచారం ఇవ్వడం తో టెక్నీషియన్ హరీష్ తో కలిసి మృతుని నివాసం నందు పార్థివ దేహం నుండి సేకరించిన కార్నియాలను మునిసిపల్ ఇన్ ఛార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి మరియు మృతుని కుటుంబ సభ్యుల చేతులమీదుగా సేకరించిన కార్నియాలను నేత్ర సేకరణ కేంద్రం సిబ్బందికి అందివ్వడం తో వారు ఆ కార్నియాలను హైదరాబాద్‌లోని డాక్టర్ అగర్వాల్ నేత్రనిధికి పంపడం జరిగింది. ఈ సందర్భంగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం అధ్యక్షులు రాజు మాట్లాడుతూ అన్ని దానాలకన్నా అంధుల కు చూపు ఇచ్చే నేత్రదానం గొప్పది, వెల కట్టలేనిది అని, కావున కుటుంబం లోని వ్యక్తి లేదా సన్నిహితులు ఎవరు మరణించిన, మనిషి మరణానంతరం మట్టి లో కలిసి పోయే నేత్రాలు దానం చేసేందుకు నేత్రదానం పై అవగాహన కలిగి 9966609364 లేదా 7093204537 లకు సమాచారం ఇస్తే చాలు పార్థివ దేహం వద్దకే వచ్చి కార్నియాలను సేకరించడం జరుగుతుంది అన్నారు.ఈ సందర్భంగా నేత్రదానానికి అంగీకరించిన కుటుంబ సభ్యులకు మునిసిపల్ మాజీ చైర్‌పర్సన్ వైయస్ ప్రమీలమ్మ, పుర ప్రముఖులు వైయస్ మదన్ మోహన్ రెడ్డి, వైయస్ ప్రతాప్ రెడ్డి, బంధువులు, సన్నిహితులు, సేవాసమితి బృందం కృతజ్ఞతాభినందనలు తెలిపారు.

## విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

క్రికెట్ మ్యాచ్‌ను ప్రారంభించిన మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి



**పులివెందుల, మేజర్‌న్యూస్:** విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని విద్యార్థులు గెలుపు ఓటములను స్పూర్తిగా తీసుకోవాలని పులివెందుల పురపాలక ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి ఈ కార్యక్రమంలో భాగంగా శనివారం పులివెందుల పట్టణంలోని రింగ్ రోడ్డు సమీపంలో ఉన్న వైయస్సార్ క్రికెట్ స్టేడియంలో వైయస్ అభిషేక్ రెడ్డి మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ ను మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి చైర్మన్ వరప్రసాద్, పులివెందుల పట్టణ వైకాపా కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి, ఓ తూరు రసూల్, టీం క్రికెట్ మ్యాచ్‌ను టాస్ వేసి ప్రారంభించారు. సందర్భంగా వైయస్ మనోహర్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలలో గెలుపు ఓటమిలో సహజమే నాని అన్నారు. విన్నర్స్‌కు 55000, రన్నర్స్ 25000, మూడో బహుమతి 10000 నాలుగో బహుమతి 5000 ఇవ్వనున్నట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రికెట్ టీం ఆర్గనైజర్స్ వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చిలమకూరులో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర




**యర్రగుంట్ల, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని చిలమకూరు గ్రామంలో శనివారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి రమణయ్య ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయతీలో పరిధిలోని వైద్య సిబ్బంది ప్రజాప్రతినిధులు మండల నాయకులు అధికారులు సచివాలయ సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం లో ప్రతిజ్ఞ చేసి ప్రజలకు స్వచ్ఛత గురించి వాటి ప్రాముఖ్యత గురించి వివరించారు. ప్రభుత్వం ఇచ్చిన బుట్టలను వినియోగించి తడి చెత్త పొడి చెత్త గ్రీన్ అంబాసిడర్లకు సహకరించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్లు అంగన్వాడీ కార్యకర్తలు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రగుంట్లలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర ర్యాలీ..




**ఎర్రగుంట్ల రూరల్, మేజర్‌న్యూస్:** ఎర్రగుంట్ల నగర పంచాయతీ పరిధిలో పలు కాలనీలలో వార్డు సచివాల సిబ్బందితో కలిసి స్వచ్ఛంద స్వర్ణాంధ్ర ర్యాలీ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు .ఈ కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ శేషఫణి ప్రారంభించారు. అంతరం స్వచ్ఛంద స్వర్ణాంధ్ర అనే దానిపై అక్కడ సిబ్బందితో ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారులు డాక్టర్ శ్రీనాథ్ రెడ్డి, డాక్టర్ రేష్మాలు వైద్య సిబ్బంది, మెప్మా టిఎంసి నాగేంద్ర, ఆయా సచివాలయ సిబ్బంది పొదుపు సంఘం మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మహానాడు విజయవంతం చేయాలి

టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శులు హరిప్రసాద్, గోవర్ధన్



**కడప రూరల్, మేజర్‌న్యూస్:** కడప జిల్లాలో ఈనెల 27 నుండి 29 వరకు నిర్వహించనున్న మహానాడు దిగ్విజయానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శులు బాలిశెట్టి హరిప్రసాద్, గోవర్ధన్ రెడ్డిలు పేర్కొన్నారు. హరి టవర్స్ లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పండుగలా నిర్వహించే, మహానాడుకు రాయలసీమ జిల్లాల నుండే కాక, ఇతర రాష్ట్రాల నుండి విచ్చేసి, బస చేసే వారి నుండి లాడ్జిలు, కళ్యాణ మండపాల అద్దెలు పెంచవద్దని, వాటి నిర్వాహకులకు వారు విజ్ఞప్తి చేశారు. సాధారణ అద్దెతో వసతులు కల్పిస్తే, జిల్లాకు మంచి పేరు వస్తుందన్నారు. ఆటో డ్రైవర్లు కార్యకర్తల నుండి అధిక చార్జీలు వసూలు చేయక, మహానాడు వద్దకు కార్యకర్తలను చేర్చాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా ప్రతి ఒక్కరూ సహకరించి మహానాడును విజయవంతం చేస్తారని ఆశిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో మాజీ జిపి గుర్రప్ప, రాంప్రసాద్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## సమస్య పై స్పందించిన అధికారులకు ధన్యవాదాలు : డివైఎఫ్ఐ



**జమ్మలమడుగు మేజర్‌న్యూస్ :**జమ్మలమడుగు నుండి ముద్దనూరు వెళ్ళే బ్రిడ్జి పైన రోడ్డు మధ్యలో అటాచ్డ్ రబ్బర్లు పోవడంతో గుంతలుగా ఏర్పడి ప్రజలకు,వాహనదారులకు ఇబ్బంది కలుగుతుందని డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో రోడ్డు ను పరిశీలించి మరమ్మతులు చేయాలని అధికారులను కోరడంతో స్పందించి శనివారం నాడు తాత్కాలికంగా గుంతలు లేకుండా మధ్యలో తారు వేయడం జరిగింది. తాత్కాలికంగా ప్రజలు,వాహనదారులకు సమస్య తగ్గిందని స్పందించిన అధికారులకు ధన్యవాదాలు తెలుపుతున్నామని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరణాల.శివకుమార్ పత్రికా ముఖంగా తెలియజేశారు.ప్రజల సమస్యల కోసం డివైఎఫ్ఐ నిరంతరం పోరాడుతుందని తెలియజేశారు.

## వేసవి విజ్ఞాన తరగతుల్లో మాయాజాలం పై శిక్షణ



**కడప సిటీ, మేజర్‌న్యూస్:** కడప జిల్లా కేంద్ర గ్రంథాలయంలో వేసవి సెలవుల సందర్భంగా నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన తరగతులలో భాగంగా మెజీషియన్ సమీర్ బాషా ఆధ్వర్యంలో శనివారం ప్రత్యేకంగా మ్యాజిక్ క్లాసు నిర్వహించారు. ఈ తరగతులలో విద్యార్థులకు ఆకర్షణీయమైన పలు మ్యాజిక్ ట్రిక్స్ ప్రదర్శించడమే కాకుండా వాటి వెనుక ఉన్న శాస్త్రీయ కారణాలను కూడా వివరిస్తూ సమీర్ బాషా విద్యార్థుల్లో విజ్ఞానం పై ఆసక్తిని పెంచడానికి కృషి చేశారు. చక్కెరను చాక్లెట్లుగా మార్చడం, అగ్గిపెట్టెలో ఉన్న ఐదు రూపాయల నాణ్యాన్ని మాయం చేయడం, చేతిలో మంటలు వెలిగించడం వంటి ట్రిక్స్ పిల్లలకు సరదా వినోదంతో పాటు శాస్త్రాన్ని అర్థం చేసుకునే మార్గాన్ని చూపాయి. ఈ కార్యక్రమానికి గ్రంథాలయ సెక్రటరీ అమీరుద్దీన్ ప్రత్యేక అతిథిగా హాజరై పిల్లలతో కలిసి ట్రిక్స్ గమనిస్తూ వారిని ఉత్సాహపరిచారు. ఈ తరగతులు విద్యార్థుల పరిశీలన శక్తిని పెంచడమే కాకుండా విజ్ఞానాన్ని ఆచరణాత్మకంగా అర్థం చేసుకునే అవకాశాన్ని కల్పిస్తాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్ సుబ్రమణ్యం, భారతి గ్రంథాలయ సిబ్బంది పవన్, జేమ్స్, గౌస్, రమణ, విద్యార్థులు పాల్గొన్నారు.

## మద్దెల సురేష్ బాబుకు విశిష్ట పురస్కారం



**కడప టౌన్, మేజర్‌న్యూస్:** ది నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ ఆంధ్రప్రదేశ్ స్టేట్ కోఆర్డినేటర్ మద్దెల సురేష్ బాబు కు "ప్యారమౌంట్ అచీవ్‌మెంట్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్" నుండి విశిష్ట గౌరవం లభించింది. వినియోగదారుల హక్కుల పరిరక్షణ కోసం అంకితభావంతో వారు పనిచేస్తున్నారు.అలాగే ప్రజల్లో అవగాహన పెంచే దిశగా చేసిన సేవలను గుర్తించి ఈ రికార్డు పురస్కారాన్ని అందజేశారు. సురేష్ బాబు నాయకత్వం, నిబద్ధత, నిరంతర కృషి వినియోగదారులను శక్తివంతం చేయడంలో కీలక పాత్ర వహించిందని బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ గౌరవం నాకు మరింత బాధ్యతను పెంచిందని, భవిష్యత్తులోనూ ప్రజల హక్కుల కోసం శక్తివంచన లేకుండా పనిచేస్తానని తెలిపారు.అవార్డ్‌ను అందజేసిన ప్రతినిధులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఆహార విజ్ఞాన శాస్త్ర మరియు సాంకేతిక కళాశాలలో 'స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమం



**పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్:** పులివెందులలోని ఆహార విజ్ఞాన శాస్త్ర మరియు సాంకేతిక కళాశాలలో 'స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమాలలో భాగంగా "నీరు-మీరు" అనే అంశం మీద కార్యక్రమం 17 మే శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కళా శాల జాతీయ సేవా పథకం కార్యక్రమ అధికారి డాక్టర్. జయమ్మ మాట్లా డుతూ ప్రతినెల మూడవ శనివారం ఈ స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం కళాశాలలో నిర్వహిస్తున్నామని అన్నారు. వాటర్ టేబుల్స్ స్థాయి పెరిగితే బోర్ వెల్స్ తవ్వే అవసరం లేకుండా ఉంటుందని పేర్కొన్నారు. వర్షపు నీటిని సంరక్షించుకో వడం, ఇంకుడు గుంతలు నిర్మించుకోవడం మొదలగు పద్ధతులు ద్వారా నీటి వనరులను కాపాడుకుంటే భూగర్భ జలాలపై ఒత్తిడి తగ్గించి తద్వారా వాటర్ టేబుల్ ను మెరుగుపరుచుకోవచ్చన్నారు. ఆహార పరిశ్రమలు మరియు ఇతర పరిశ్రమల నుంచి వచ్చే వృథా నీటిని రీసైక్లింగ్ చేయడం ద్వారా ఆ నీటిని నీటిపారుదలకు ఇతర అవసరాలకు వినియోగించుకోవచ్చని తెలిపారు. ఈ నీటి సంరక్షణ గురించి అవగాహన కల్పించే దిశగా ప్రభుత్వం నేడు "నీరు మీరు" అనే అంశం స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రవేశపెట్టిందని తెలియజే శారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల ఎన్.ఎస్.ఎస్ విద్యార్థి వాలంటీర్లు కళాశాల భవనం ఎదురుగా ఉన్న చెక్ డ్యాం ప్రాంతంలో ఉన్న ముళ్ళ కంచె లను, చెత్తాచెదారాన్ని తొలగించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అసోసి యేట్ డీన్ డాక్టర్ ఎమ్. మాధవ, కళాశాల జాతీయ సేవా పథకం కార్యక్రమ అధికారి డాక్టర్. జయమ్మ, అధ్యాపకుడు డాక్టర్ సాయి శ్రీనివాస్, పి.డి. డాక్టర్ రాజశేఖర్, కళాశాల ఎన్.ఎస్.ఎస్ విద్యార్థి వాలంటీర్లు పాల్గొన్నారు.

# పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో "స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర

## మొక్కలు నాటిన ఎస్పీ ఇ.జి అశోక్‌కుమార్

కడప క్రైమ్ – మేజర్ న్యూస్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ మూడవ శనివారం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర" కార్యక్రమాన్ని శనివారం జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లోని పోలీస్ సంక్షేమ ఆస్పత్రి ఆవరణలో నిర్వహించారు. ముఖ్య అతిధిగా హాజరైన జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్ మొక్కను నాటారు. భూమిపై కాలుష్యాన్ని తగ్గించేందుకు, ప్రాణవాయువు శాతాన్ని పెంచేందుకు, వర్షాలు పడేందుకు చెట్లు ఎంతగానో ఉపయోగపడ తాయని ఎస్పీ పేర్కొన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించడం సామాజిక బాధ్యతగా భావించి అందరూ సమష్టిగా కృషి చేయాలని, సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా ఎస్.పి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్.పి (పరిపాలన) కె.ప్రకాష్ బాబు, ఆర్.ఐ లు టైటస్, వీరేష్, శ్రీశైల రెడ్డి, యూనిట్ డాక్టర్ మేరీ సుజాత,



ఆర్.ఎస్.ఐ వెంకటేశ్వర్లు, పోలీస్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు దూలం సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# పిడుగుపడి వ్యక్తి దుర్మరణం

చాపాడు మేజర్ న్యూస్ మండల పరిధిలోని పల్లవోలులో శనివారం సాయం త్రం పిడుగుపడి బి.సుబ్రహ్మణ్యం (42) అనే వ్యక్తి మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. పల్లవోలు దళితవాడకు చెందిన సుబ్రహ్మణ్యం గేదెలు మేపుకునేందుకు పొలాల్లోకి వెళ్ళాడని సాయంత్రం 6 గంటల ప్రాంతంలో భారీ వర్షం పడుతుండగా సుబ్రహ్మణ్యం పిడుగు పాటుకు గురై స్పృహతప్పి పడిపోయిన సంగతి తెలుసుకున్న స్థానికులు అతడిని ఆసుపత్రికి



తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు

# బస్టాండ్ వేలంపాటకు వీడిన వాయిదాల గ్రహణం

## ప్రశాంతంగా ముగిసిన వేలం పాటలు

ముద్దనూరు మేజర్ న్యూస్: ముదునూరు గ్రామపంచాయతీకి సంబంధిం చిన బస్టాండ్ వేలంపాటకు పట్టిన వాయిదాల గ్రహణం విడిపోయింది. శనివారం ముద్ద నూరు గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన బస్టాండ్ వేలంపాట ప్రశాంతం గా ముగిసింది. అలాగే జంతు వదశాల వేలం పాట కూడా ప్రశాం తంగా ముగిసింది. ముద్దనూరు బస్టాండ్ వేలం పాటకు గతంలో జరిగిన వేలం పాట నాలుగు సార్లు వాయిదా పడి, 5వ సారి నిర్వహించిన వేలంపాటతో ప్రశాంతంగా ముగిసింది. దీంతో బస్టాండ్ వేలం పాటకు పట్టిన వాయిదాల గ్రహణం వీడిపోయింది. అనేకసార్లు వాయిదా పడు తూ వచ్చిన, ముద్దనూరు గ్రామపంచా యతీకి సంబంధించిన బస్టాండు వేలం పాట, జంతువద శాల వేలం పాటలకు, శనివారం ముద్దనూరు గ్రామపంచాయతీ కార్యాలయం లో నిర్వహించిన వేలం పాటలు, ప్రశాంతం గా ముగిసినట్లు ముద్దనూరు గ్రామపంచా యతీ కార్యదర్శి లక్ష్మీ నరసింహులు తెలి పారు. బస్టాండ్ వేలంపాటకు సంబంధించి ఊసొల్ల కల్పన, హెచ్చు పాటదారినిగా, ఆరు లక్షల అరవై వేల రూపాయలకు వేలం పాటను పాడడంతో వేలం పాట హక్కులు ఇవ్వడం జరిగిందన్నారు. ఇకపోతే జంతు వదశాల వేలంపాటకు సంబంధించి ఊసొల్ల లక్ష్మీదేవి హెచ్చు పాటదారినిగా ఒక లక్ష 56 వేలకు వేలం పాట పాడడంతో హక్కులను ఇవ్వడం జరిగిందన్నారు. దీంతో నాలుగు సార్లు వాయిదా పడుతూ వచ్చిన బస్టాండ్ వేలంపాట శనివారం ఐదోసారి జరిపిన వేలంపాటతో ప్రశాంతంగా ముగిసిందని తెలిపారు. దీంతోపాటు జంతువశాల వేలం పాట ప్రశాంతంగా ముగిసిందని వివరిం చారు. అటు బస్టాండ్ వేలం పాట, ఇటు జంతువదశాల వేలం పాటలు ప్రశాంతంగా ముగిశాయని వివరించారు.

# నేడు ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్ మండలంలో పర్యటన

## 3 గ్రామాల్లో స్మశానాలకు భూమి పూజ

## టీడీపీ కన్వీనర్ బోరెడ్డి రమణ రెడ్డి



దువ్వూరు, మేజర్‌న్యూస్: నేడు మండలంలో శాసనసభ్యులుపుట్టా సుధాకర్ యాదవ్ స్మశాన వాటికలకు భూమి పూజ నిర్వహిస్తున్నట్లు తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ బోరెడ్డి వెంకటరమణారెడ్డి తెలిపారు. శనివారం రమణారెడ్డి మాట్లాడుతూ ఆదివారం ఉదయం 10 గంటలకు గుడిపాడు గ్రామంలోని స్మశాన వాటికకు భూమి పూజ నిర్వహిస్తారు అన్నారు. ఉదయం 10:30 గంటలకు దువ్వూరు గ్రామం నందు, 11 గంటలకు కృష్ణం పల్లె గ్రామం నందు స్మశాన వాటిక లకు భూమి పూజలు సుధాకర్ యాదవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కావున మండలంలోని కార్యకర్తలు నాయకులు కార్యక్రమాలకు హాజరుకావాలని తెలిపారు

# ప్రతి ఒక్కరూ చెట్లను నాటి పర్యావరణాన్ని కాపాడుకోవాలి

## స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంద్ర కార్యక్రమంలో ఎంపీడీవో భాస్కర్ బాబు

అట్లూరు, మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న స్వర్ణాంధ్ర స్వచ్ఛాంద్ర కార్యక్రమాన్ని ప్రతినెలా మూడవ శనివారం నిర్వహించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించిన నేపథ్యంలో శనివారం అట్లూరు మండలం కుంభగిరి గ్రామపంచాయతీ పరిధిలోని ఎస్ వెంకటాపురం ఉప్పుటూరు డంపింగ్ యార్డ్ వద్ద స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని అట్లూరు మండల టిడిపి యువ నాయకుడు పాలకొండు రాజశేఖర్ రెడ్డి అధ్యక్షతన వేడుకగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి అట్లూరు మండల ఎంపీడీవో భాస్కర్ బాబు, అట్లూరు మండల ఎంపీపీ రమాదేవి, గ్రామ సర్పంచ్ గంగమ్మ, అట్లూరు టిడిపి మండల అధ్యక్షుడు మల్లికార్జున రెడ్డి, మండల టిడిపి నాయకుడు రెడ్డయ్య, పంచాయతీ ఛాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మునిరెడ్డి, తెలుగు యువత అధ్యక్షుడు జై కృష్ణారెడ్డి, టిడిపి నాయకులు జెసిబి సుబ్బారెడ్డి లు పాల్గొన్నారు వీరు మొదటగా గ్రామస్తులు, పారిశుద్ధ్య కార్మికులతో కలిసి ర్యాలీగా రోడ్డు వెంబడి తిరిగి అనంతరం గ్రామంలోని వీధులను శుభ్రపరిచారు ఈ సందర్భంగా ఎంపీడీవో భాస్కర్ బాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మన ఇంటితో పాటు మన చుట్టూ ఉన్న పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు పరిసరాలు బాగుంటేనే మనం బాగుంటామని పేర్కొన్నారు ఎంపీపీ రమాదేవి మాట్లాడుతూ ఇళ్లలోనే వ్యర్థ పదార్థాలను తడి,పొడి చెత్తలను వేరువేరుగా చేసి మీ ఇంటి దగ్గరికి వచ్చిన పారిశుద్ధ్య కార్మికుల బండి వద్ద పొడి చెత్త తడి చెత్త వేర్వేరు డబ్బాలలో వేయాలని కోరారు అలా వేసిన చెత్తని ఎరువుగా మార్చుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు రెడ్డయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా ఇంటి ఆవరణతో పాటు గా ప్రతిచోట ప్రతి ఒక్కరు కూడా మొక్కలను నాటాలని పర్యావరణాన్ని కాపాడుకోవాలని కోరారు ప్రతి ఒక్కరూ తడి పొడి చెత్త పై అవగాహన కలిగి ఉండాలని కోరారు మల్లికార్జునరెడ్డి మాట్లాడుతూ స్వర్ణాంధ్ర స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మక చేపట్టడం జరిగిందని.ఇందులో భాగంగా మే నెల లక్ష్యంగా ఎండలు ఎక్కువగా కాస్తున్నందున ప్రజలందరూ జాగ్రత్తలు పాటించాలని కోరారు వడదెబ్బలు తగలకుండా ఆయన తగు సూచనలు చేశారు అట్లూరు మండల టిడిపి యువ నాయకుడు పాలకొండు రాజశేఖర్ రెడ్డి మాట్లా డుతూ ప్రజలను ఉద్దేశించి ఈ వేసవి కాలంలో ఎండలు మండి పోతున్నాయని బయట తిరిగేటప్పుడు ఎండ వేడిని తట్టుకునేందుకు టోపీలు ధరించాలనీ లేకుంటే నెత్తిపై తడిగుడ్డ వేసుకొని పని



చేసుకోవాలని కోరారు నీటిని కూడా ఎక్కువగా తాగాలని తెలిపారు స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరు కూడా మొక్కలను నాటాలని ప్రతి ఇంటి ముందు కూడా చెట్టును నాటి పెంచుకోగలిగితే ఇంట్లో డాక్టర్ ఉన్నట్టేనని పేర్కొన్నారు డంపింగ్ యార్డ్ వద్ద ఎరువులను తయారు చేసేందుకు ప్రజలు ప్రతి ఒక్కరు కూడా చేయికలపాలని స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు తెలుగు యువత అధ్యక్షుడు జై కృష్ణారెడ్డి మాట్లాడుతూ కుంభగిరి పంచాయతీలో ఎన్నారై మండల టిడిపి యువ నాయకుడు పాలకొండు రాజశేఖర్ రెడ్డి చేస్తున్న కార్యక్రమాలు అభినందనీయమని ప్రశంసించారు ఎస్ వెంకటాపురం లోని చెన్నేపల్లి కాలనీలో బిజీ వేముల వీరారెడ్డి పేరుమీద పార్కును ఏర్పాటుచేసి పెద్దాయన వీరారెడ్డి పేరును వినబడేటట్లు చేశారని కుంభగిరి పంచాయతీలో పలు అభివృద్ధి కార్యక్రమాల ద్వారా దూసుకెళ్తున్నారని అభినందిస్తూ ప్రతి ఒక్కరు కూడా ఆయా గ్రామాలలో అధికారులతో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాలలో భాగస్వామ్యం కావాలని ఆయన పేర్కొన్నారు అనంతరం పారిశుద్ధ్య కార్మికులకు శాలువా కప్పి పూలమాలతో సన్మానించడం జరిగింది వారికి రైస్ బ్యాగ్,పండ్లు ఫలాలను అందించారు అనంతరం పాలకొండు రాజశేఖర్ రెడ్డి కి మండల పరిషత్ తరపున ఎంపీడీవో భాస్కర్ బాబు ఆయనకు శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో ఈశ్వర్ రెడ్డి పెంచలయ్య, పరశు రాముడు, తిరుపాల్ రెడ్డి, ఈశ్వరయ్య, కృష్ణారెడ్డి, దేవరాజు తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు, పంచాయతీ సెక్రెటరీ శ్రీహరి, ఎఎన్ఎం లు , ఆశా వర్కర్లు, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు

# మెరుగైన సేవలు అందించేందుకు కృషి

## సర్పంచ్ ఆర్.శ్రీనివాసులు



వేంపల్లె, మేజర్ న్యూస్: తమ సంస్థ ద్వారా ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేయాలని వేంపల్లె సర్పంచ్ ఆర్.శ్రీని వాసులు, కీర్తన ఫైన్ సర్వీస్ ప్రైవేట్ సంస్థ బ్రాంచి మేనేజర్ వెంకట సుబ్బయ్యను సూచించారు. శనివారం స్థానిక పులివెందుల రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన కీర్తన ఫైన్ సర్వీస్ ప్రైవేట్ సంస్థని సర్పం చ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా బ్రాంచి మేనేజర్ మాట్లాడుతూ తమ సంస్థ బంగారంపై తక్కువ వడ్డీతో అధిక రుణాలు ఇస్తున్నట్లు వెల్లడించారు. ప్రజలు వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైకాపా యువనేత కసిరెడ్డి ఆదినారాయణ రెడ్డి, సేల్స్ మేనేజర్ హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగులు వేసవిలో జాగ్రత్తలు తీసుకోవాలి



వేంపల్లె, మేజర్ న్యూస్: ఎండలు తీవ్రత అధికంగా ఉండడంతో ఉద్యోగు లు వేసవిలో తగిన జాగ్రత్తలు తీసుకోవా లని ఆర్ఐ లోకేష్ పేర్కొన్నారు. శనివారం స్థానిక రెవెన్యూ కార్యాలయం వద్ద రెవెన్యూ ఉద్యోగులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక ప్యాకెట్ లీటర్ నీటిలో కలుపుకొని గంట గంటకు త్రాగితే ఒడ దెబ్బకు గురి కాకుండా ఉంటారని చెప్పారు. ఫీల్డ్ కు పోయినప్పుడు తలకు టోపిలను ధరించడంతో పాటు తాగునీటి బాటిల్ ను వెంట పెట్టుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో చక్రాయపేట సర్వేయర్ శివారెడ్డి, వేంపల్లె మండల విఆర్ఓ, గ్రామ సచివాలయ సర్వేయర్లు పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డి పల్లెలో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

## వడదెబ్బ పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలి : ఎంపీడీవో, జ్యోతి

కమలాపురం మేజర్ న్యూస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టింది. దీనిలో భాగంగా ప్రతినెల మూడవ శనివారం నెలకి ఒక థీమ్ తో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుంది. దీనిలో భాగంగా కమలాపురం మండలం ఎల్లారెడ్డి పల్లె గ్రామపంచాయతీ నందు ఎంపీడీవో జ్యోతి ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మరియు మానవహారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో ఈ నెల థిమ్ బీట్ ద హీట్ లో భాగంగా మాట్లాడుతూ , ఉపాధి కూలీలు వడ దెబ్బ తగలకుండా ఈ వేసవి లో తగుజాగ్రత్తలుతీసుకోవాలని తెలియజేశారు. స్వచ్ఛ ఆంధ్ర సాధనకు అందరూ కృషి చేయాలని అలాగే మానవహారంగా ఏర్పడిన వారితో స్వచ్ఛ ఆంధ్ర సాధనకు అందరూ కలిసి పనిచేయాలని ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. అనంతరం అక్కడ వారికి మజ్జిగ,నీళ్లు పంపిణీ




చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీ ఓ, పి, పార్థసారథి , పంచాయతీ సెక్రెటరీ నాగమణి, స్థానిక నాయకులు ఉపాధి కూలీలు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎర్రగుంట్ల సెకండ్ గ్రేడ్ మున్సిపాలిటీగా అప్ గ్రేడ్

## త్వరలో రానున్న డిఎంఏ నుంచి అధికార ప్రకటన
## సెకండ్ గ్రేడ్ మున్సిపాలిటీగా మారిన వెంటనే భారీగా రానున్న స్కీంలు
## సులభతరం కానున్న బిల్డింగ్ అనుమతులు
## పెరగనున్న అధికార సిబ్బంది
## ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి ప్రత్యేక చొరవతో మారునున్న ఎర్రగుంట్ల మున్సిపాలిటీ స్వరూపం




**ఎర్రగుంట్ల రూరల్, మేజర్‌న్యూస్:** ఎర్రగుంట్ల నగర పంచాయతీ స్వభావం, స్వరూపము మారనుంది. జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి ప్రత్యేక చొరవతో ఎర్రగుంట్ల నగర పంచాయతీ నుండి సెకండ్ గ్రేడ్ మున్సిపాలిటీగా మారనుంది. దీంతో ఎర్రగుంట్ల నగర పంచాయతీకి అధికార సిబ్బంది, ప్రభుత్వం నుంచి వచ్చే స్కీములో కూడా భారీగా పెరగనున్నాయి. ఈ మేరకు అతి త్వరలో డిఎంఏ (డైరెక్ట్ మున్సిపాలిటీ అడ్మినిస్ట్రేటివ్) నుంచి అధికార ప్రకటన రానుంది.

**13 సంవత్సరాల తర్వాత ఎర్రగుంట్ల సెకండ్ గ్రాండ్ మున్సిపాలిటీ..!**

మండలం పరిధిలో మేజర్ గ్రామపంచాయతీ గా ఎర్రగుంట్ల ఉండేది. 2012 సంవత్సరం నుంచి ఎర్రగుంట్ల మేజర్ గ్రామపంచాయతీ నుంచి ఎర్రగుంట్ల నగర పంచాయతీగా మారింది. అప్పుడు ఎర్రగుంట్ల లో సుమారు 32 వేల జనాభా ఉండేది. 8 వేలు గృహాలు ఉండే అప్పటి నుంచి ఇప్పటి వరకు సుమారు13 సంవత్సరాలు ఎర్రగుంట్ల నగర పంచాయతీ అభివృద్ధి జరుగుతూ వచ్చింది. ప్రభుత్వం నుంచి వివిధ రకాల గ్రాండ్ లు వస్తూ ఉండడముతో ఎర్రగుంట్ల నగర పంచాయతీలో ప్రజలకు కావలసిన మౌలిక సదుపాయాలను కల్పిస్తూ వచ్చారు. ప్రస్తుతం ఎర్రగుంట్ల నగర పంచాయతీకి తాగునీటి స్కీములు రెండు రకాలుగా ఉన్నాయి. పెన్నా నది నుంచి , కమలాపురం అదినిమ్మాయిపల్లె నుంచి రెండు స్కీములు తాగునీటి సరఫరా అవుతుంది. అంతే కాకుండా గండికోట రిజర్వాయర్ నుంచి సుమారు రూ.110 కోట్ల ప్రపంచ బ్యాంకు నిధుల నుండి ప్రత్యేక తాగునీటి పైపులను కూడా మంజూరు అయింది. అతి త్వరలో దీనికి పనులు నిర్మాణమునకు టెండర్లు కూడా పిలువనున్నారు. ఈ నగర పంచాయతీలో ఉన్న బిల్డింగ్ అనుమతులు చాలా కష్టంగా ఉండేవి. అనుమతి పొందాలంటే వివిధ రకాల అనుమతులు కావాల్సి వస్తూ ఉండేది. ప్రస్తుతం ప్రభుత్వం నుంచి 15 ఫైనాన్స్ ,డిఎంఎఫ్ ఫండ్, స్టేట్ జనరల్ ఫండ్, స్టేట్ ఫైనాన్స్, జనరల్ ఫండ్ తదితర స్కీమ్ నుంచి మున్సిపాలిటీ డబ్బులు వస్తూ ఉండేవి. ఈ డబ్బులను అభివృద్ధి పనులకు ఉపయోగిస్తూ ఉండేవారు . అంతేకాకుండా వాటర్, ఇంటి పన్నులు కూడా వస్తూ ఉన్నాయి. దీంతో మున్సిపాలిటీ అభివృద్ధి పనులు జరుగుతూ ఉన్నాయి.

**సెకండ్ గ్రేడ్ మున్సిపాలిటీ మారిన తర్వాత వచ్చే సదుపాయాలు.....**

ఎర్రగుంట్ల నగర పంచాయతీ నుండి సెకండ్ గ్రేడ్ మున్సిపాలిటీగా మారిన తర్వాత ప్రభుత్వం నుంచి వచ్చే వివిధ రకాల స్కీమ్ డబ్బులు కూడా భారీగా పెరగనున్నాయి. దానికి తోడు ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాలు కూడా పెరిగే అవకాశం ఉంది. ప్రస్తుతం ఎర్రగుంట్ల పట్టణంలో 11వేలు, గృహాలు 42వేల జనాభా ఉన్నారు. దీంతో సెకండ్ గ్రేడ్ మున్సిపాలిటీ అప్ గ్రేడ్ కోసం స్థానిక జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి డిఎంఏ కి ప్రతిపాదన పంపినారు. ఆ మేరకు ఎర్రగుంట్లను సెకండ్ గ్రేడ్ మున్సిపాలిటీగా మారుస్తూ అతి త్వరలో అధికార ప్రకటన నిలబడే అవకాశం ఉంది. సెకండ్ గ్రేడ్ మున్సిపాలిటీ మారిన తర్వాత ఎర్రగుంట్లకు అధికారులు కూడా పెరిగే అవకాశం ఉంది. అంతేకాకుండా మున్సిపాలిటీలో ఎవరైనా స్వతగా ఇల్లు నిర్మించు కోవాలంటే ఆ ఇంటి నిర్మాణ పనులకు సంబంధించి అనుమతులు కూడా ఇక్కడ నుంచే సులభతరం కానున్నాయి. పబ్లిక్ హెల్త్ కు సంబంధించి డివిజనల్ ఇంజనీరు పోస్టు కూడా ఇక్కడకు రానుంది. మొత్తం మీద నగర పంచాయతీ నుండి సెకండ్ గ్రేడ్ మున్సిపాలిటీగా మారిన తర్వాత ఎర్రగుంట్ల స్వరూపము స్వభావము మారే అవకాశం ఉంది.

**సెకండ్ గ్రేట్ మున్సిపాలిటీగా మారిన పన్నులు పెరగవు..**



ఎర్రగుంట్ల నగర పంచాయతీ నుండి సెకండ్ గ్రేడ్ మున్సిపాలిటీ గా మారుస్తూ డిఎంఏ నుంచి త్వరలో అధికార ప్రకటన రానుంది అని మున్సిపల్ కమిషనర్ శేషఫణి తెలియజేశారు. సెకండ్ గ్రేడ్ మున్సిపాలిటీగా మారిన ఇంటి పన్నులు నీటి పన్నులు పెరగవని ఆయన తెలియజేశారు. అయితే ప్రభుత్వం నుంచి వచ్చే స్కీములు మాత్రం భారీగా పెరిగే అవకాశం ఉందన్నారు. ఇక్కడ ఉన్న సిబ్బంది కూడా భారీగా పెరుగుతారని ఆయన తెలియజేశారు.

# ఆదినారాయణ కుటుంబాని పరామర్శించి ఎమ్మెల్సీ



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** పులివెందుల మండలం నల్లపురెడ్డి గారి పల్లి గ్రామానికి చెందిన వల్లెపు ఆదినారాయణ ఇటీవల జరిగిన ఆటో ప్రమాదంలో మరణించడం బాధాకరం. అనంతరం ఆదినారాయణ కుమారుడు వల్లెపు రమేష్, ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పిన శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి.ఆదినారాయణ మృతి పట్ల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, వారి కుటుంబానికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని ఆదినారాయణ కుటింబ సభ్యులకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆదినారాయణ కుటుంబ సభ్యులు టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కూలీలు వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

## ఎంపీడీవో రమణారెడ్డి

**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్:** ఉపాధి పనులు ఇతర వ్యవసాయ పనులు చేసే కూలీలు వడదెబ్బ తగలకుండా అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీవో ఆర్ రమణారెడ్డి పేర్కొన్నారు. ప్రతినెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర- - స్వర్ణ ఆంధ్రలో భాగంగా రంగసముద్రం పంచాయతీలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పంచాయతీ సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి, జడ్పిటిసి ముత్యాల ప్రసాద్, ఉప మండల అధ్యక్షులు సి భాష, చెన్ను రాజశేఖర్, తహసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూలీలు వడదెబ్బ తగలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎండ వేడి నుంచి రక్షణ పొందేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. పంచాయతీ పరిధిలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. . ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజీవ్ రెడ్డి, ఎంపీటీసీ కే రమణ, పలు శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా వెంకటేశ్వర స్వామి రథోత్సవం

## గోవింద నామస్మరణతో మార్మోగిన జమ్మలమడుగు -వెల్లి విరిసిన మతసామరస్యం
## వేలాదిమంది భక్తులతో కిక్కిరిసిన జమ్మలమడుగు రథోత్సవం

**జమ్మలమడుగు మేజర్‌న్యూస్:** జమ్మలమడుగు పట్టణంలోని నారాపుర వెంకటేశ్వర స్వామి తిరుణాల సందర్భంగా ఈరోజు పట్టణంలోని వెంకటేశ్వర స్వామి దేవాలయం వద్ద రాష్ట్ర విప్ జమ్మలమడుగు శాసన సభ్యులు ఆదినారాయణ రెడ్డి బిజెపి నాయకులు శివ నారాయణ రెడ్డి,నియోజక వర్గ టిడిపి ఇన్చార్జ్ చడిపిరాల్ల భూపేష్ రెడ్డి, వేలాది మంది భక్తుల సమక్షంలో స్వామి వారి రథానికి ప్రత్యేక పూజలు చేసి టెంకాయ కొట్టి రథోత్సవం ప్రారంభించారు. ఈసందర్భంగా వేలాది మంది భక్తుల నడుమ వేం కటేశ్వర స్వామి రథోత్సవం బయలు దేరింది.ఈ రథోత్సవంలో వేలాదిమంది యువకులు, భక్తులు, మహిళలు, చిన్నారులు గోవింద నామస్మరణతో స్వామి వారి రథాన్ని లాగుతూ కన్నుల పండుగగా స్వామి వారి రథోత్సవం నిర్వహించారు. ఈ రథోత్సవం వెంట భక్తులకు ఏలాంటి అసౌకర్యాలు కలుగకుండా జమ్మలమడుగు డిఎస్పి వెంకటేశ్వర రావు, అర్బన్ సీఐ లింగప్పలు ఇంకా పలు వులు సిఐలు, ఎస్ఐలు, పోలీసు సిబ్బందితో ప్రత్యేకంగా భద్రతా వలయంగా ఏర్పడి ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంతం గా రథోత్సవం నిర్వహించేలా పర్యవేక్షించారు. రథోత్సవం వెంట భక్తులకు చల్లటి త్రాగునీరు, మజ్జిగ పానీయాలు అందజేశారు.

**మతసామరస్యం వెల్లి విరిసిన వేళ ...**

జమ్మలమడుగు పట్టణంలోని నారాపుర వెంకటేశ్వర స్వామి రథోత్సవంలో పట్టణంలోని ఆయా మసీదుల, ముస్లిం మదరసాల పీఠాధిపతు లు, వందలాది మంది ముస్లిం సోదరులు కలిసి రథోత్సవంలో పాల్గొన్నారు. స్థానిక పాత



బస్టాండ్ లో ప్రత్యేక షెల్టర్ ఏర్పాటు చేసి ఈరథోత్సవంలో పాల్గొన్న భక్తులకు చల్లని త్రాగునీరు, మజ్జిగ మరియు మిఠాయి, స్వీట్లు పంపిణీ చేశారు. రథోత్సవంలో పాల్గొన్న భక్తులకు గులాబీ పూలు అందించి వారిపై గులాబీ పువ్వులు చల్లుతూ రథోత్సవంలో కొనసాగారు.

**హిందూ ముస్లిం భాయి భాయి:** మేరా భారత్ మహాన్ అంటూ నినాదాలు చేస్తూ రథోత్సవంలో పాల్గొన్నారు. ప్రస్తుతం భారత్, పాకిస్తాన్ మధ్య జరుగుతున్న వ్యతిరేక చర్యలకు దీటుగా జమ్మలమడుగు పట్టణంలో హిందువులు ముస్లింలు వేరువేరు కాదని కుల మతాలకతీతంగా ప్రతి ఒక్కరూ కలిసి మెలిసి అన్నదమ్ముల లాగా జీవిస్తున్నారని తెలిపారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ వెంకటరామిరెడ్డి, కొండాపురం మండల బిజెపి నాయకులు శివ నారాయణ రెడ్డి, పలువురు అధికారులకు, ముస్లిం మైనార్టీ నాయకులు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ముల్లాజానీ, ముస్లిం మైనారిటీ నాయకులు షేక్ మక్బూల్ భాష, షేక్ ఉస్మాన్ భాష, పఠాన్ సర్దార్ ఖాన్, వందల సంఖ్యలో ముస్లిం మైనార్టీ సోదరులు, హిందువులు భక్తులు పాల్గొన్నారు.

## మెకానిక్స్‌లో ఉత్తమ ప్రతిభ సాధించిన ఎస్సారిటీ విద్యార్థికి గోల్డ్ మెడల్

ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: మండలంలోని లింగాపురం లో ఉన్న సాయి రాజేశ్వరి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కళాశాల మెకానికల్ విభాగం 2020–24 బ్యాచ్ విద్యార్థి సయ్యద్ మహమ్మద్ అక్రమ్ అకాడమిక్స్ లో 86.50 శాతంతో ఉత్తీర్ణత సాధించినందుకు గాను జేఎన్టీయూ అనంతపురంలో శనివారం జరిగిన 14వ స్నాతకోత్సవంలో ఆంధ్రప్రదేశ్ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా ప్రతిష్టాత్మక బంగారు పతకం అందుకున్నాడని ప్రిన్సిపల్ డాక్టర్ పాండురంగన్ రవి తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ బసిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వీర కుమార్ రెడ్డి, కరస్పాండెంట్ వీర కళ్యాణ్ రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వెంకటేశ్వర్‌రెడ్డి, హెచ్. ఓ.డి లు, అధ్యాపకులు విద్యార్థిని అభినందించారు.

## మెకానిక్స్‌లో ఉత్తమ ప్రతిభ సాధించిన ఎస్సారిటీ విద్యార్థికి గోల్డ్ మెడల్




ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: మండలంలోని లింగాపురం లో ఉన్న సాయి రాజేశ్వరి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కళాశాల మెకానికల్ విభాగం 2020–24 బ్యాచ్ విద్యార్థి సయ్యద్ మహమ్మద్ అక్రమ్ అకాడమిక్స్ లో 86.50 శాతంతో ఉత్తీర్ణత సాధించినందుకు గాను జేఎన్టీయూ అనంతపురంలో శనివారం జరిగిన 14వ స్నాతకోత్సవంలో ఆంధ్రప్రదేశ్ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా ప్రతిష్టాత్మక బంగారు పతకం అందుకున్నాడని ప్రిన్సిపల్ డాక్టర్ పాండురంగన్ రవి తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ బసిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వీర కుమార్ రెడ్డి, కరస్పాండెంట్ వీర కళ్యాణ్ రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వెంకటేశ్వర్‌రెడ్డి, హెచ్. ఓ.డి లు, అధ్యాపకులు విద్యార్థిని అభినందించారు.

## జగన్ అతి మంచితనం వలనే తాము ఓడిపోయాం

### సూపర్ సిక్స్ అమలు చేయలేని కూటమి 60 మంది వైసీపీ వారిని అక్రమ అరెస్ట్ చేశారు

### వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి




ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: జగన్ అతి మంచితనం వలనే తాము ఓడిపోయామని ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అన్నారు. శనివారం స్థానిక ఆయన నివాసంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ కేవలం తమ అధినేత, మాజీ ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి అతి మంచితనం వలనే తాము ఓడిపోయామని, ప్రస్తుతం వైసీపీ దుస్థితికి కారణం జగన్ చేసిన మంచిని ప్రజలకు తెలిపలేని వ్యక్తి అవ్వడమని వివరించారు. ప్రజలకు మంచి చేశామని, దేవుడు గమనిం చాడనే మనస్తత్వం కలిగిన వ్యక్తి జగన్ అన్నారు. చంద్రబాబు మాత్రం తాను మంచి చేయకుండానే మంచి చేసినట్లు నమ్మించగలిగిన వ్యక్తి అన్నారు. ప్రస్తుతం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో వున్న మద్యం డిస్టిలరీలు అన్ని గతంలో చంద్రబాబు హయాంలో వచ్చినవే అని, కానీ అవి జగన్ అనునయులవి అన్నట్లు నమ్మించే ప్రయత్నం చేస్తూ జగన్ పై బురద జల్లే యత్నం చేస్తున్నారని విమర్శించారు. అప్పట్లో మద్యం తయారు చేసిన వారే ప్రస్తుతం కూడా చేస్తున్నారని, కానీ జగన్ హయాంలో నాసిరకం మద్యం తయారు చేశారన్నట్లు మాట్లాడటం దారు ణమన్నారు. తమ హయాంలోనే మద్యం ధరలు తక్కువగా వుండేవని, ప్రస్తుత కూటమి ప్రభుత్వ పాలనలోనే మద్యం ధరలు రెక్కలొచ్చాయని విమర్శించారు. ఇకనైనా ఇటువంటి చవకబారు విమర్శలు మాని సంక్షేమం, అభివృద్ధి పై దృష్టి సారించాలని హితవు పలికారు.

## బండ లాగుడు పోటీలను ప్రారంభించిన సర్పంచ్ - ఎస్‌పిజిఆర్



పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్ : మండలంలోని చెర్లోపల్లి పంచాయతీలో వెలసిన పగడాల పల్లి గంగమ్మ తిరుణాల ఉత్సవాల సందర్భంగా అమ్మవారిని అధిక సంఖ్యలో భక్తులు దర్శించు కోవటం విశేషం. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు, కోలాటాలు, అలాగే వృషభ రాజములచే బండ లాగుడు పోటీలను స్థానిక సర్పంచ్ సంగటి పెద్ద గంగిరెడ్డి ప్రారంభించారు. గెలుపొందిన వాటికి బహుమతి ప్రధానం చేయడం జరిగింది...

## దివ్యాంగులకు వివాహంతో సంబంధం లేకుండా రేషన్ కార్డులు అందించాలి



ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: దివ్యాంగులకు వివాహం తో సంబంధం లేకుండా ప్రత్యేకంగా వారికి కుటుంబం సరఫరాల పౌర సరఫరాల శాఖ రేషన్ కార్డులు మంజూరు చేయాలని ఆంధ్రప్రదేశ్ మదర్ థెరిస్సా దివ్యాం గుల సేవ సమితి రాష్ట్ర అధ్యక్షుడు షేక్ షాకీర్ హుస్సేన్ కోరారు. వయసుతో సంబంధం లేకుం డా ఒంటరి దివ్యాంగులకు కూడా అంత్యోదయ సింగిల్ రేషన్ కార్డు ఇవ్వాలన్నారు. ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు మంజూరు చేస్తున్న నేపథ్యం లో దివ్యాంగులకు ఈ రకమైన అవకాశం ప్రత్యేకంగా కంప్యూటర్లో కల్పించాల న్నారు. ఈ విషయంపై ప్రభుత్వం ఆలోచన చేసి వెంటనే ప్రత్యేక ఆదేశాలు మంజూరు చేయాలన్నారు. ప్రభుత్వం ఈ రకమైన నిర్ణయం తీసుకుంటే ఎందరో దివ్యాంగులకు జీవన భృతి ఏర్పడుతుందన్నారు.

## హెల్మెట్లు ధరిద్దాం ప్రమాదాలను నివారించి ప్రాణాలను కాపాడుకుందాం..!

### బద్వేలు అర్బన్ పోలీస్ శాఖ వారి విన్నపం..

### అర్బన్ సిఐ రాజగోపాల్ ...



బద్వేల్ మేజర్‌న్యూస్: బద్వేలు పట్టణ మరియు పరిసర ప్రాంత ద్విచక్ర వాహనలలో ప్రయాణించేవారు హెల్మెట్లు ధరించి ప్రమాదాలను నివారించి ప్రాణాలను కాపాడుకుందాం అని బద్వేల్ అర్బన్ పోలీస్ శాఖ వారి విన్నపం అంటూ బద్వేల్ సిఐ రాజగోపాల్ యాదవ్ ఎస్ఐ సత్యనారాయణ కోరారు.వాహనదారులు ప్రమాదవశాత్తు ప్రమా దాలకు గురి అయినప్పుడు వారు హెల్మెట్ ధరిం చకపోవడం వల్ల ఎక్కువ శాతంమరణాలు సంభ విస్తున్నవని కావున వాహనదారులకు తెలియజేయడం ఏమనగా మీరు మీ ప్రాణా లను కాపాడుకొనుటకు కచ్చితంగా హెల్మెట్స్‌ను ధరించవలెను వారు తెలిపారు. ఎవరైనా హెల్మెట్ ధరించుకున్న ద్విచక్ర వాహనం నడిపిన ఎడల వారిపై చట్ట ప్రకారం చర్య తీసుకోబడుతుంది మరియు రెండవసారి సదరు ద్విచక్ర వాహనా లను సీజ్ చేయడం జరుగుతుంది, కావున ద్విచక్ర వాహనదారులకు తెలియ జేయడమేమనగా ప్రతి ఒక్కరూ కచ్చితంగా హెల్మెట్స్ ధరించవలసిందిగా పోలీసు వారు కోరుచున్నామన్నారు..

## వేసవిలో పక్షులు త్రాగుటకు నీళ్లు పెట్టండి : ఎంపీడీఓ వీర కిశోర్

చాపాడు మేజర్‌న్యూస్: వేసవి విజ్ఞాన శిబిరాలలో భాగంగా శనివారం 16వరోజున 25 మంది విద్యార్థిని విద్యార్థులకు చాపాడు శాఖా గ్రంథాలయంలో ఎంపీడీఓ వీర కిషోర్ ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమలో వేసవికాలంలో పక్షులు త్రాగుటకు నీళ్లను మీ ఇంటి పైన గాని, ఇంటి బయట గానీ నీళ్ళ డబ్బాలు గానీ, నీళ్ల బకెట్లు గానీ, నీళ్ల తొట్లు గాని పెట్టవలసినదిగా తెలిపారు. అలాగే మీ బంధువులకు లేదా మీ స్నేహితులకు మీ తోటి విద్యార్థిని విద్యార్థులకు చెప్పవలసినదిగా కోరారు. వేసవి సెలవులలో గ్రంథాలయానికి వచ్చి విద్యార్థిని విద్యార్థులు చక్కగా పుస్తకాలుచదివి జ్ఞానాన్ని పెం చుకోవడం గురించి చెప్పడం జరిగినది. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులతో పాటు చాపాడు గవర్నమెంట్ డాక్టర్ రాజేష్, సచివాలయ ఉద్యోగులు మరియు గ్రంథాలయ అధికారి జె. శివ శంకర్ రెడ్డి పాల్గొన్నారు.

## శుభ్రతను ప్రోత్సహించే ఉద్దేశంతోనే స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర




ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: శుభ్రతను ప్రోత్సహించే ఉద్దేశంతోనే స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిందని శ్రీ వెంకటేశ్వర పశు వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస ప్రసాద్ తెలిపారు. శనివారం మండలంలోని గోపవరం పంచాయతీలో వున్న పశువైద్య కళాశాలలో మూడవ శనివారం సందర్భంగా స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భా గంగా యన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో పశువైద్య కాలేజి పరిసరాలను శుభ్రం చేశా రు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ వాలంటీర్స్‌ని ఉద్దేశించి శుభ్రతను ప్రోత్సహించే ఉద్దేశంలో ఈ కార్యక్రమంను ప్రభుత్వం చేపట్టిందని తెలియజేశారు. తమ విద్యా ర్థులకు ఈ కార్యక్రమం అవగతం అయ్యేందుకు కళాశాలలో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎన్ ఎస్ ఎస్ అధికారి డాక్టర్ ఇందిర, డాక్టర్ జీవన, భరత్, రాజేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులపై సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే




ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: కడప జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి ఆధ్వర్యంలో శనివారం ప్రొద్దుటూరు నియోజక వర్గంలో జరగాల్సిన అభివృద్ధి పనులపై సమావేశంలో ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ, కూరగాయల మార్కెట్, రోడ్ల విస్తరణ, అపెరల్ పార్క్ తదితర అభివృద్ధి పనులకు సంబం ధించి ఎమ్మెల్యే చర్చించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అదితి సింగ్, ఆర్డీఓ సాయిశ్రీ, తెదేపా రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సమిష్టి కృషితో ముందుకు సాగుదాం

### ఆర్ఎన్ఎల్ఐసి జోనల్ హెడ్ సచిన్ దేశముక్



ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: రాబోయే రెండేళ్లలో మూల ధన ఇన్సూరెన్స్, బీమా సంస్థల లిస్టింగ్ ప్రణాళిక చేయబడుతుందని ప్రతి బ్రాంచ్‌లోని ఉద్యోగులు ఏజెంట్లు సమిష్టిగా కృషిచేసి ముందుకు సాగే తరుణం ఆసన్నమైందని రిలయన్స్ నిప్పాన్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ జోనల్ హెడ్ సచిన్ దేశముఖ్, రీజనల్ మేనేజర్ సుధాకర్ తెలిపారు. శనివారం ప్రొద్దుటూరులోని పోసినా కాంపౌండ్ లో ఉన్న బ్రాంచ్‌ను వారు సందర్శించారు. ఈ సందర్భంగా ఉద్యోగులతో పలు అంశాల పైన చర్చించారు. రిలయన్స్ నిప్పాన్ లైఫ్ ఇన్సూరెన్స్ 2025 ఆర్థిక సంవత్సరానికి పండుకు ముందు లాభంలో 25% పెరు గుదలను నమోదు చేసి రూ 247 కోట్ల చేరిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ శివారెడ్డి, మేనేజర్ శ్రీనివాస్, సెబాస్టి యన్, కృష్ణయ్య తో పాటు 30 మంది ఏజెంట్లు పాల్గొన్నారు.